**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

3rd ANNIVERSARY CELEBRATIONS

సంపుటి: 03 | సంచిక : 38 | బుధవారం, సెప్టెంబరు 4, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల: రూ.2


## ఖమ్మంలో ఆక్రమణల వల్లే వరదలు..



# రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా తీసుకొస్తాం

- చెరువుల ఆక్రమణలు తొలగించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్
- జిల్లాలోనూ హైడ్రా తరహా వ్యవస్థ తీసుకొస్తాం
- చెరువులు, నాలాల కబ్జాకు సంబంధించిన నివేదికను సిద్ధం చేయాలి
- చెరువు ఆక్రమణలో ఎంతటి వారున్నా వదిలే ప్రసక్తే లేదు
- ఖమ్మంలో ఓ మాజీ మంత్రి ఆక్రమణల వల్లే అక్కడ వరదలు వచ్చాయి
- ప్రజలు వర్షాలతో ఇబ్బందులు పడుతుంటే కెటిఆర్ ఇంగ్లండ్‌లో కూర్చొని ట్వీట్లు చేస్తున్నారు
- మహబూబాబాద్‌లో సిఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: జిల్లాలోనూ హైడ్రా తరహా వ్యవస్థ తీసుకొస్తామని, చెరువులు, కుంటల ఆక్రమణ క్షమించరాని నేరమని, ఈ ఆక్రమణలపై రాష్ట్రవ్యాప్తంగా అధికారులు స్పెషల్ డ్రైవ్ చేయాలని, దీంతోపాటు చెరువులు, నాలాల కబ్జాకు సంబంధించిన నివేదికను సిద్ధం చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అధికారులతో మహబూబాబాద్‌లో నిర్వహించిన సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆకేరు వాగుబారిన పడిన మూడు తండాలను కలిపి ఆదర్శ గ్రామంగా నిర్మిస్తామని దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిఎం అధికారులకు సూచించారు. విదేశాల్లో కెటిఆర్ జల్సా చేస్తున్నాడని, కెసిఆర్ ఓ మానవత్వంలేని మనిషని సిఎం రేవంత్ విమర్శించారు. చెరువులు, కుంటల ఆక్రమణల వల్లే వరదలు వచ్చాయని, వాటిని అరికట్టేందుకు హైడ్రా తరహా వ్యవస్థలను తీసుకొచ్చామని ఆయన తెలిపారు. చెరువుల ఆక్రమణ క్షమించరాని నేరమని ఆయన అన్నారు. చెరువుల ఆక్రమణలు తొలగించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఓ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని ఆయన వివరించారు. చెరువులు, కుంటలు నాలాలు ఆక్రమించి భవనాలు నిర్మించుకున్న వారి జాబితాను సిద్ధం చేయాలని అధికారులను సిఎం రేవంత్ ఆదేశించారు చెరువు ఆక్రమణలో ఎంతటి వారున్నా వదిలే ప్రసక్తే లేదని అన్నారు. ఆక్రమణకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ ఆదేశించారు. ఖమ్మంలో ఓ మాజీ మంత్రి ఆక్రమణల వల్లే అక్కడ వరదలు వచ్చాయని, వాటిని తొలగింపజేసే దమ్ము మాజీ మంత్రి హరీశ్ రావుకు ఉందా..? అని సిఎం రేవంత్ ప్రశ్నించారు. ప్రజలు వర్షాలతో ఇబ్బందులు పడుతుంటే కెటిఆర్ ఇంగ్లండ్‌లో కూర్చొని ట్వీట్లు చేస్తున్నారని సిఎం విమర్శించారు. వందల ఎలుకలు తిన్న పిల్లి కాశీయాత్రకు బయల్దేరినట్టు హరీశ్ రావు ఖమ్మం యాత్ర పెట్టుకున్నారని

(మిగతా 2వ పేజీలో)

## హమ్మయ్య.. శాంతిస్తున్న కృష్ణమ్మ

### ప్రకాశం బ్యారేజీకి భారీగా తగ్గిన వరద



అమరావతి, సెప్టెంబరు 3 : ఉగ్రరూపంతో ఉన్న కృష్ణమ్మ నెమ్మదిగా శాంతిస్తోంది. ఎగువ నుంచి ప్రకాశం బ్యారేజీకి వరద భారీగా తగ్గుముఖం పడుతోంది. మంగళవారం రాత్రి 10 గంటలకు బ్యారేజీలో 6,61,335 క్యూసెక్కులు ప్రవహిస్తోంది. సోమవారం రికార్డు స్థాయిలో 11,43,201 క్యూసెక్కులు వచ్చిన సంగతి తెలిసిందే. ఒక్కరోజులోనే దరిదాపుగా 5 లక్షల క్యూసెక్కులు తగ్గిపోవడం విశేషం. మొత్తం వరదను

(మిగతా 2వ పేజీలో)



## అధైర్య పడకండి.. అండగా ఉంటాం

- వరద బాధితులకు మంత్రుల భరోసా..
- దెబ్బతిన్న ప్రాంతాలు, పంటల పరిశీలన
- నిత్యావసర సరుకుల పంపిణీకి భట్టి ఆదేశం
- ఇళ్లు కోల్పోయినవారికి పరిహారం అందిస్తాం
- ప్రాజెక్టుల రక్షణకు సబ్ కమిటీ: ఉత్తమ్
- ప్రతిపక్ష నేత ఎక్కడ?: మహేశ్‌కుమార్ గౌడ్



## ఐదు నిమిషాలు షో చేసి వెళ్లారు

- జగన్‌ది చెత్త రాజకీయం..
- విపత్కాలంలోనూ కుట్రలు:చంద్రబాబు

## రేవంత్ ప్రభుత్వం అట్టర్‌ఫ్లాప్



- వాతావరణశాఖ హెచ్చరించినా పట్టించుకోకే ప్రాణ, ఆస్తి నష్టం
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారమివ్వాలి
- ప్రతిపక్షంపై దాడి ప్రజాపాలనా?
- ఖమ్మంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో హరీశ్‌రావు
- ప్రజలతోనే మీకు బుద్ధి చెప్పిస్తాం: జగదీశ్‌రెడ్డి
- దాడిచేసిన నిందితులను అరెస్ట్ చేయాలి: పువ్వాడ
- బాధితులకు బీఆర్ఎస్ సాయం

హైదరాబాద్, సెప్టెంబర్ 3 : వాతావరణశాఖ హెచ్చరించినా ప్రజలను ముందస్తుగా అలర్ట్ చేయడంలో, సహాయం అందించడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే పెద్దఎత్తున ప్రాణ, ఆస్తినష్టం జరిగిందని ఆరోపించారు. వరద తగ్గి 48 గంటలైనా నేటికీ కరెంట్ సరఫరా లేదని, పసిపిల్లలకు పాలు కూడా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో 9 మందిని గెలిపిస్తే కనీసం తొమ్మిది మందిని కాపాడలేకపోయారని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి వ్యంగ్యం ఎకువ, పనితనం తకువ అని ఎద్దేవా చేశారు. మృతుల సంఖ్యను కూడా కాంగ్రెస్ సర్కారు తక్కువ

(మిగతా 2వ పేజీలో)



## ఎస్‌డీఆర్ఎఫ్ నిధులను వాడండి

- రాష్ట్ర సర్కారు వద్ద 1,345 కోట్లు ఉన్నాయ్
- అందులో కేంద్రం వాటా కూడా.. ఉంది
- యూసీలు ఇస్తే మరిన్ని నిధులు
- ఈసారి ఘనంగా విమోచన దినం
- ::: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

## ఖమ్మంలో ఆక్రమణల వల్లే వరదలు.. రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా తీసుకొస్తాం

ఆయన ఆరోపించారు. పదేండ్లు అధికారంలో ఉన్న కెసిఆర్ వరదలు వచ్చినప్పుడు ఎప్పుడైనా బాధితుల వద్దకు వచ్చారా..? అని సిఎం రేవంత్ ప్రశ్నించారు. కెసిఆర్‌కు మానవత్వం లేదని ఆయన అన్నారు.

**బురదను తొలగించే పనులు వేగవంతం చేయాలి**


వరద తగ్గుముఖం పట్టినందున బురదను తొలగించే పనులు వేగవంతం చేయాలని అధికారులకు సిఎం సూచించారు. కూలిపోయిన స్థంబాలు, ట్రాన్స్ ఫార్మర్లను పునరుద్ధరించి తక్షణమే విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తామని చెప్పారు. జాతీయ విపత్తుగా భావించి ఐదు వేల కోట్ల పరిహారం ఇవ్వాలని ఆయన కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు. మహబూబాబాద్ జిల్లాలో అధిక వర్షపాతం నమోదైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. అలాగే సహాయచర్యల్లో నిరంతరం పనిచేసిన రెవెన్యూ, పోలీసు సిబ్బందిని ముఖ్యమంత్రి అభినందించారు. అధికారుల చర్యలతో ప్రాణనష్టం చాలావరకు తగ్గించగలిగామని పేర్కొన్నారు.

## హమ్మయ్య.. శాంతిస్తున్న కృష్ణమ్మ

70 గేట్లను పూర్తిస్థాయికి ఎత్తి సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. అటు ఎగువన శ్రీశైలం, నాగార్జునసాగర్‌కు కూడా వరద తగ్గింది. శ్రీశైలం డ్యాంకు 4,77664 క్యూసెక్కులు వస్తుండగా.. దిగువకు 3,56,309 క్యూసెక్కులను విడిచిపెడుతున్నారు. సాగర్‌కు సోమవారం 5.40 లక్షల క్యూసెక్కుల ప్రవాహం ఉండగా.. మంగళవారం సాయంత్రానికి 2,39,227 కు తగ్గింది. ఆ వరదను పులిచింతల ప్రాజెక్టుకు వదిలారు. ఇతర కాలువల నుంచి వస్తున్నదానితో కలిపి పులిచింతలకు 3,21,544 క్యూసెక్కుల ప్రవా హం వస్తోంది. అక్కడి నుంచి 2.94 లక్షల క్యూసెక్కులను ప్రకాశం బ్యారేజీకి వదులుతున్నారు. దీంతోపాటు వాగులు, ఏరుల నుంచి మొత్తం 6.61 లక్షల క్యూసెక్కులు బ్యారేజీకి వస్తోంది.

**తగ్గుముఖం పట్టిన వరద**

అమరావతి, సెప్టెంబరు 3 : వరద నీరు బయటకు వెళ్లే కొద్దీ పంట మునక శాతం తగ్గుముఖం పడుతోంది. పొలాల్లో ఉన్న నీటిని రైతులు బయట కాలువల్లోకి మళ్లిస్తున్నారు. దీంతో ముంపు ముప్పు తగ్గుతోంది. రాష్ట్రంలో గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలు, వరదలకు 20 జిల్లాల్లో 4,31,355 ఎకరాల్లో పంటలు ముంపు బారిన పడ్డాయని వ్యవసాయ అధికారులు అంచనా వేయగా, మంగళవారం నాటికి దాదాపు 8 వేల ఎకరాలకుముంపు తప్పింది. తాజా సమాచారం ప్రకారం 16 జిల్లాల్లో 4,23,425 ఎకరాల పంట ఇంకా ముంపులోనే ఉందని గుర్తించారు. అల్లూరి, విజయనగరం, కాకినాడ, ఉభయగోదావరి, కోనసీమ, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నంద్యాల, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో వరి, పత్తి, అపరాలు, చిరుధాన్యాల వంటి పంటలు ముంపులో ఉన్నాయి. వరి 3.32 లక్షల ఎకరాలు, పత్తి 59,685, మొక్కజొన్న 13,382, మినుములు 6,940, కంది 4,227, పెసర 2,610, వేరుశనగ 2,050, ఇతర పంటలు 2,042 ఎకరాల్లో నీట మునిగినట్లు తేలింది. వరద తగ్గుముఖంతో ఇప్పుడు అవన్నీ బయటపడుతున్నాయి.



## ఐదు నిమిషాలు షో చేసి వెళ్లారు

### జగన్‌ది చెత్త రాజకీయం..

### విపత్కాలంలోనూ కుట్రలు: చంద్రబాబు

అమరావతి, సెప్టెంబరు 3 : మాజీ సీఎం జగన్ వరద ప్రాంతాలకు వెళ్లి ఐదు నిమిషాలు షో చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దేవా చేశారు. "కనీసం ఒక్కరికైనా ఒక పొట్లం ఆహారం అందించారా? కనీసం ఒక్కరినైనా రక్షించారా? కనీసం పలకరించారా?" అని ప్రశ్నించారు. వరదల సమయంలోనూ వికృత చేష్టలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. మంగళవారం విజయవాడ కలెక్టరేట్‌లో చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. "కొందరు చెత్త రాజకీయాలు చేస్తున్నారు. ప్రజాహితం కోసం ఎవరైనా పనిచేయాలి. కానీ, ఆపద సమయంలో కుట్రలు జరుగుతున్నాయి. సహాయకచర్యలకు భంగం కలిగించి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి ప్రయత్నాలను సహించేది లేదు. అధికారులు అప్రమత్తంగా ఉండాలి. మీడియాకూడా నిర్మాణాత్మకంగా వ్యవహరించాలి" అని చంద్రబాబు హితవు పలికారు. వర్షం పడి ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే గుడ్లవల్లేరు కాలేజీ సమస్య అంటూ తన కేంద్రీకరణను దెబ్బతీయాలని చూస్తున్నారని మండిపడ్డారు. సిగ్గుంటే ఇలా మాట్లాడతారా అని మండిపడ్డారు. ఐదేళ్లూ వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని, అధికారులు పని చేయడం మానేశారని, ఇదంతా తనకు కొత్తగా ఉందని చంద్రబాబు అన్నారు. "ఇప్పటికే విధుల్లో నిర్లక్ష్యం వహించిన కొందరు అధికారులకు షోకాజ్ నోటీసులు ఇచ్చాం. జక్కంపూడిలో ఓ అధికారిని సస్పెండ్ చేశాం" అని పేర్కొన్నారు.

**బోట్ల ఉదంతంపై విచారణ జరిపిస్తాం**

"ప్రకాశం బ్యారేజీకి కొట్టుకొచ్చిన బోట్ల ఉదంతంపై విచారణ చేపడతాం. బోట్లు తగిలిన చోట్ల పిల్లర్ దెబ్బతింది. ఫుడ్ పాయిజన్ చేస్తున్నారు. బాబాయ్‌ని చంపి నారాసుర రక్తచరిత్ర అని వార్తలు రాసినవాళ్లపై ఇలాంటి అనుమానాలు వచ్చి తీరుతాయి. దుర్మార్గుల నుంచి ప్రజల్ని కాపాడుకుని మనం ముందుకెళ్లాలి. ఏ స్థాయిలో తప్పు జరిగినా ఉపేక్షించబోను. నిన్న, మొన్న కొందరు అధికారులు సరిగా పనిచేయలేదు. ప్రజలు కట్టే పన్నుల నుంచి జీతాలు తీసుకుంటున్నారనేది గుర్తుంచుకోవాలి. సమాజానికి తప్పుడు సంకేతాలిచ్చి పరువు పోగొట్టుకోవద్దు. సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలి" అని సూచించారు.

# అధైర్య పడకండి.. అండగా ఉంటాం

వరద బాధితులకు మంత్రుల భరోసా..

దెబ్బతిన్న ప్రాంతాలు, పంటల పరిశీలన

నిత్యావసర సరుకుల పంపిణీకి భట్టి ఆదేశం

ఇళ్లు కోల్పోయినవారికి పరిహారం అందిస్తాం

ప్రాజెక్టుల రక్షణకు సబ్ కమిటీ: ఉత్తమ్

ప్రతిపక్ష నేత ఎక్కడ?: మహేశ్‌కుమార్ గౌడ్





భారీ వర్షాలు, వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రులు మంగళవారం పర్యటించారు. బాధిత ప్రజలు, రైతులను ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. పంట నష్టం అంచనాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలోని మున్నేరు వరద ముంపు ప్రాంతాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పరిశీలించారు. పండ్రేగుపల్లి మున్నేరు కరకట్ట తెగి డబుల్ బెడ్‌రూం ఇళ్లలోకి నీరు రాగా అక్కడి పరిస్థితిని పరిశీలించి బాధితులకు మనోధైర్యం చెప్పారు. తక్షణ సాయం కింద నిత్యావసర సరుకులు అందజేయాలని అధికారులను ఆదేశించారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటించారు. ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్న వారికి రూ.10 వేలు సాయం అందిస్తామన్నారు. చెరువులు, కుంటలు, కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేయడంతో వరద నీరు భారీగా రోడ్లపైకి వచ్చిందన్నారు. హుజూర్‌నగర్ ట్యాంక్‌బండ్ డిజైన్‌ను ఇష్టానుసారంగా మార్చి ఇళ్లలోకి వరద రావడానికి కారణమైన నీటి పారుదల శాఖ ఏఈ తుమ్మల శ్రీనివాసను సస్పెండ్ చేయాలని సీఈ రమేశ్‌బాబును ఆదేశించారు. ప్రాజెక్టుల రక్షణకు సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మఠంపల్లిలోని మామిళ్లచెరువును పరిశీలించేందుకు ఉత్తమ్... రైతులతో కలిసి 5 కిలోమీటర్లు ట్రాక్టర్‌పై వెళ్లారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌తో కలిసి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టు పనులు పూర్తికావడంతో త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాజెక్టును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం రామేశ్వర్‌పల్లిలో నీటమునిగిన డబుల్‌బెడ్ రూం ఇళ్లను పరిశీలించారు.

# రేవంత్ ప్రభుత్వం అట్టర్‌ఫ్లాప్

చూపుతున్నదని, భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా 30 మంది చనిపోతే, 16 మంది మాత్రమే చనిపోయారని చెప్తున్నదని మండిపడ్డారు. మృతుల వివరాలు తమ వద్ద ఉన్నాయని, వారి కుటుంబాలకు రూ. 25 లక్షలు, వరదలో పూర్తిగా మునిగిన ఇండ్లకు తక్షణమే రూ. 2 లక్షలు సాయం చేయాలని, పొలాల్లో ఇసుక మేటలు వేసిన రైతులకు రూ.50 వేల సాయం అందించాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో బీఆర్ఎస్ ప్రతినిధులు మాజీ మంత్రులు హరీశ్‌రావు, పువ్వాడ అజయ్, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్‌రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామా నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్యేలు వివేక్‌గౌడ్, కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఇతర నేతలు పర్యటించారు. అనంతరం ఖమ్మంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ తరఫున వరద బాధితులకు ఇతోధికంగా సహాయం అందిస్తామని చెప్పారు. బుధవారం నుంచి లారీల్లో వరద ప్రభావిత ప్రాంతాలకు నిత్యావసరాలు పంపిస్తామని చెప్పారు. కష్టాల్లో ఉన్న ప్రజలను పరామర్శించేందుకు వచ్చిన బీఆర్ఎస్ బృందంపై దాడులు చేయడం ఏమిటని నిలదీశారు. తమపై దాడిచేసిన కాంగ్రెస్ గూండాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా వరద బాధితులకు సహాయం అందించడానికి, ప్రభుత్వ చర్యలను పరిశీలించడానికి, ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీయానికి ఇక్కడికి వచ్చామని తెలిపారు. సీఎం వచ్చి తమను అదుకుంటారనుకుంటే కనీసం తమ బాధను కూడా వినలేదని బాధితులు వాపోయారని పేర్కొన్నారు. తమ హయాంలో మైక్‌ల ద్వారా ముందస్తుగా అలర్ట్ చేయడం, యంత్రాంగం సహాయ సహకారాలు అందించడంతో ఇంత నష్ట జరుగలేదని, ఇప్పుడు అలాంటి ప్రయత్నమేదీ జరగలేదని ప్రజలు చెప్పారని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి మోకాలికి, బోడిగుండుకు లింక్ పెట్టి పిచ్చి మాటలు మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెద్దఎత్తున వర్షాలు పడబోతున్నాయని వాతావరణశాఖ హెచ్చరించినా ప్రభుత్వం ముందుస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లే ప్రాణ, ఆస్తినష్టం భారీగా జరిగిందని చెప్పారు. అనేక ఇండ్లు పూర్తిగా నీటమునిగి రూ. దాదాపు రూ. 10 లక్షల వరకు ఆస్తినష్టం సంభవించిందని తెలిపారు. ఇంటి డాక్యుమెంట్లు, సర్టిఫికెట్లు, బియ్యం, నిత్యావసర వస్తువులు తడిసిపోయాయని కన్నీరుమున్నీరు అవుతున్నారని, కష్టపడి సంపాదించుకున్న బంగారం సైతం కొట్టుకుపోయిందని కన్నీరు పెట్టుకున్నారని తెలిపారు. పూర్తిగా ఇండ్లు మునిగిన బాధితులకు రూ.10 వేల సాయం ఏమూలకూ సరిపోదని, రూ.2 లక్షల తక్షణసాయం అందించాలని డిమాండ్ చేశారు.

**మృతుల సంఖ్యను తగ్గించే ప్రయత్నం**

వర్షాల మృతుల సంఖ్యను కూడా ప్రభుత్వం తగ్గించాలని చూస్తున్నదని, రాష్ట్రవ్యాప్తంగా 30 మంది చనిపోతే, 16 మంది మాత్రమే చనిపోయారని చెప్తున్నదని హరీశ్‌రావు మండిపడ్డారు. ఒక్క ఖమ్మం జిల్లాలోనే తొమ్మిదిమంది చనిపోయారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చనిపోయిన వారి పేర్లను మీడియా ఎదుట హరీశ్‌రావు చదివి వినిపించారు. పాలమూరు ఎత్తిపోతల మునిగిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. సాగర్ కెనాల్ రెండు చోట్ల తెగిపోవడానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, ప్రభుత్వం సకాలంలో స్పందించి ఎస్కేప్ కెనాల్‌ను ఓపెన్ చేసి ఉంటే సాగర్ కాలువ తెగి ఉండకపోయేదని చెప్పారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేసినట్టుగా పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, చాలాచోట్ల పొలంలో ఇసుక మేటలు వేశాయని, వారికి రూ.50 వేలు ఆర్థికసాయం అందించాలని డిమాండ్ చేశారు. నాడు కేసీఆర్ బాగా ఆదుకున్నారని, సాయంచేశారని, వందల మంది ప్రజలు తమ పర్యటనలో చెప్పినట్టు పేర్కొన్నారు.

**దాడులు చేయడమే ప్రజాపాలనా?**

కలెక్టరేట్‌లో జరిగిన రివ్యూ మీటింగ్‌లో ముఖ్యమంత్రి సహా ముగ్గురు జిల్లా మంత్రులు, ఇద్దరు బయటి మంత్రులు ఉపన్యాసాలు కొట్టారు తప్ప సాయం అందించే ప్రణాళిక గురించి మాట్లాడారా? అని హరీశ్‌రావు నిలదీశారు. అది ప్రతిపక్షాలను తిట్టడంతోనే సరిపోయిందని విమర్శించారు. ఇక్కడి ముగ్గురు మంత్రులు ఫెయిల్ అవడంతోనే సీఎం వచ్చారని చెప్పారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఓ అమ్మాయి మీద దాడి చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఇదా కాంగ్రెస్ పాలన, దాడులు చేయడమే ప్రజాపాలనా? అని ప్రశ్నించారు. పిచ్చి చర్యలకు, పిచ్చి చేష్టలకు దాడులకు బెదిరిపోబోమని, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో తలపెట్టిన రిటైనింగ్ వాల్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలో పువ్వాడ అజయ్ 3 వేల మందికి, ఎంపీ రవిచంద్ర 3 వేల మందికి, పాలేరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి కూడా వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఫెయిలైనా ప్రాణాలకు తెగించి పలువురి ప్రాణాలు రక్షించిన ఏడుగురిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

**చిల్లరవేషాలు మానుకో రేవంత్: జగదీశ్‌రెడ్డి**

దాడులతో ప్రజల చైతన్యాన్ని అణచివేయలేరని, చిల్లర వేషాలు మానుకోవాలని రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి హితవుపలికారు. పువ్వాడ కారుపై, తమపై కూడా దాడులకు యత్నించారని, రౌడీయిజం, గూండాయిజంతో తమను అణచివేయలేరని స్పష్టంచేశారు. సాయం విషయాన్ని పక్కదారి పట్టించడానికి దాడులు చేయిస్తున్నారని, ప్రతిపక్ష బృందంపై దాడియత్నం పిరికితనాన్ని నిదర్శనమని మండిపడ్డారు. నీతులు చెప్పే తుమ్మల నాగేశ్వర్‌రావు ఈ దాడిపై స్పందించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తను కాన్వాయ్ ముందుకు తోసి చంపేప్రయత్నం చేశారని, ఆ గూండాలను వెంటనే అరెస్టు చేయాలని కోరారు. 'మేము వస్తేనే మీకు లాగులు తడుస్తున్నయ్. మరి కేసీఆర్ వస్తే.. మీ పరిస్థితి ఏట్లుంటదో. మేం వస్తే ఎందుకు వణుకుతున్నవ్? ఏ రకంగా దాడిచేయిస్తవ్? ఎక్కడో కౌన్సిలర్ మరోచోటకు వచ్చి ఎలా దాడి చేస్తరు? సీఐ ఎదుటే కారుపై దాడులు ఎలా చేస్తారు? దీని సీపీ విచారణ జరిపి చర్యలు చేపట్టాలి. ఇందులో పోలీసులు పాత్రపై విచారణ జరపాలి. పర్యటనలో రాని పోలీసుల దాడి సమయంలో ఎందుకొచ్చారు? ప్రజలకు సహాయం చేస్తాం.. దాడులను పట్టించుకోం. ప్రజలతోనే మీకు బుద్ధి చెప్పిస్తాం' అని జగదీశ్‌రెడ్డి హెచ్చరించారు.

**వీటికి భయపడితే తెలంగాణ వచ్చేదా?: పువ్వాడ**

దాడులకు భయపడితే తెలంగాణ రాష్ట్రం వచ్చేదా? అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ పేర్కొన్నారు. మూడు రోజులుగా అల్లాడుతున్న మున్నేరు వరద బాధితులను పరామర్శించేందుకు వచ్చిన బీఆర్ఎస్ బృందంపై దాడి చేయడం హేయమని మండిపడ్డారు. సీఎం ప్రజలకు స్వాంతన కల్పించి ఆర్థికసాయం చేస్తారనుకొంటే రూ.10 వేలు ప్రకటించారని, అవి ఎక్కడ సరిపోతాయని నిలదీశారు. బీఆర్ఎస్ బృందంపై హత్యాయత్నం చేయడం శోభనిస్తదా? అని ప్రశ్నించారు. తక్షణం నిందితులపై చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల వద్దకు వెళ్లకుండా తమను అడ్డుకోవడం మీ తరంకాదని స్పష్టంచేశారు. ప్రజ్యాస్వామ్యవాదులు దాడులను ఖండించాలని విజ్ఞప్తిచేశారు.

**రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి**

వర్షాల మృతులకు రూ. 25 లక్షల పరిహారం చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. 'చనిపోయిన కుటుంబాలకు రూ. 25 లక్షలు ఇవ్వాలని ఇదే రేవంత్, సీతక ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అడిగారు. ఆ మాట ప్రకారం తక్షణమే బాధిత కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి. మాట మీద నిలబడాలని డిమాండ్ చేస్తున్నాం. వరద సహాయక చర్యల్లో కేంద్రం కూడా విఫలమైంది. ఎన్డీఆర్ఎఫ్ బృందాలను, హెలికాప్టర్లను పంపలేకపోయింది. అఖిలపక్షాన్ని రేవంత్ ఢిల్లీకి తీసుకెళ్లాలి. మోదీని నిలదీద్దాం. సహాయం ఎందుకు చేయరో అడుగుదాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల ప్రజలు బలయ్యారు' అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు.

## ఎస్‌డీఆర్‌ఎఫ్ నిధులను వాడండి

### ఈసారీ ఘనంగా విమోచన దినం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబరు 3 : వరద ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్(ఎసడీఆర్ఎఫ)ను తక్షణమే వినియోగించి బాధితులను ఆదుకోవాలని కేంద్ర మంత్రి.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద రూ.1,345 కోట్ల ఎస్‌డీఆర్ఎఫ్ నిధులు ఉన్నాయని తెలిపారు. మంగళవారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎస్‌డీఆర్ఎఫకు కేంద్రం కూడా నిధులు ఇస్తుందని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్‌డీఆర్ఎఫ్ వినియోగానికి సంబంధించిన సర్టిఫికెట్ల(యూసీ)ను కేంద్రానికి సమర్పించకపోవడంతో గత జూన్ 1న రూ.208కోట్లు విడుదలైనా రాష్ట్రానికి చేరుకోలేదన్నారు. అత్యవసర పరిస్థితు ల దృష్ట్యా యూసీలు ఇవ్వకున్నా రాష్ట్రానికి ఆ నిధులు విడుదల చేయాలని కేంద్ర హోంశాఖ కార్యదర్శిని కోరానని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల మరణించిన వారి కుటుంబాలకు కేంద్రం రూ.3లక్షల పరిహారం ఇస్తుందని కిషన్‌రెడ్డి చెప్పారు. సీఎం రేవంత్ ప్రకటించిన రూ.5 లక్షల పరిహారంలో కేంద్రం వాటా ఉందా? లేక రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుందా..? స్పష్టం చేయాలని కోరారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో హైదరాబాద్ ముక్త్ దివస్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు.



రాష్ట్రంలో భారీవర్షాలు, వరదపై ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి కిషన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. మృతుల కుటుంబాలకు రూ.50లక్షల పరిహారం, నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని ఈటల రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## అంజిబాబు ప్రజాసేవను కొనసాగిస్తాం

జన సముద్రం దినపత్రిక ప్రతినిధి,దాసరి శ్రీనివాస్, సెప్టెంబర్ 3,

అంజిబాబు ప్రజా సేవను కొనసాగిస్తామని ఆయన సతీమణి శ్రావణి అన్నారు. నాలుగో వర్ధంతి రోజున తాండూర్ ఐబి అండర్ బ్రిడ్జి వద్ద కుటుంబ సభ్యులు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంజి బాబు మమ్మల్ని విడిచి వెళ్లి మూడు సంవత్సరాలు గడిచిపోయిందని ఆ బాధనుండి ఇంకా తేరుకోలేక పోతున్నామని తాండూర్ ప్రజల కోరిక మేరకు అంజిబాబు సతీమణిని ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేయాలని సూచించామని అన్నారు. కొద్దిరోజుల్లోనే మండల ప్రజల గుండెల్లో అంజి బాబు నిలిచాడని , మండల ప్రజాప్రతినిధుల సూచనలను పాటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దత్తాత్రేయ రావు, ఎలుక రామన్న,(రాంచెందర్) సాలిగామ బానయ్య,జైన సాంబయ్య, అబుసాబ్, పెర్క రాజయ్య, మైదం అనిల్,సిద్దం మల్లేష్, కిష్టఫర్, సంతోష ్,ప్రశాంత్, రవి,సారయ్య, సంతోష్, శ్రీకాంత్, సాయి, అరుణ్, రాకేష్, కుమార్, శ్రీకాంత్, హరి కాంత్, ఇమ్ము, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పంట రుణమాఫీ అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ అన్నారు

చౌటుప్పల్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3 చౌటుప్పల్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం చౌటుప్పల్ మండల జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఏకకాలంలో రుణమాఫీ హామీని నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు గ్రామాలలో సర్వేల పేరుతో ప్రభుత్వ యంత్రాంగం కాలయాపన చేస్తున్నారని అన్నారు గ్రామాలలో రైతులందరూ ఆందోళన గురవుతా ఉన్నారని అన్నారు త్రిబుల్ ఆర్ బాధితులకు మార్కెట్ విలువ ప్రకారం బాధితులకు న్యాయం చేయాలని అన్నారు సెప్టెంబర్ మాసంలో గ్రామ,మండల,జిల్లా నిర్మాణ మహాసభలకు పిలుపునిచ్చామని పార్టీ నిర్మాణం జరిగితే ప్రజా ఉద్యమాలకు వుతమిస్తాయని అన్నారు పార్టీ మహాసభల పేరుతో ప్రజల్లోకి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేయాలని అన్నారు బలమైన ఉద్యమాలు నిర్వహించేందుకు మహాసభలు ఉపయోగపడతాయని పిలుపునిచ్చారు,చౌటుప్పల్ మండల జనరల్ బాడీ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, గడ్డం వెంకటేశం, పార్టీ కార్యవర్గ సభ్యులు రాగిరు కిష్టయ్య, తడక మోహన్, చీరిక సంజీవరెడ్డి, పల్లె మధుకృష్ణ, కొండే శ్రీశైలం, చింతల సుదర్శన్, బోయ యాదయ్య,పొట్ట శ్రీను,బోదాసు వెంకటేశం, అంతటి అశోక్, జక్కిడి రమణారెడ్డి, ఎల్లమొని సంజీవ,కాశం వెంకటేశం,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## తాడువాయి గురప్ప వాగు పై ఫార్మేషన్ రోడ్డు వేయించాలి

## బీసీ సంఘం మండల నాయకులు కోలా ఆంజనేయులు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మునగాల సెప్టెంబర్ 3

గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు తాడువాయి గురప్ప వాగుపై రాకపోకలుబంద్ కావడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు వెంటనే ఫార్మేషన్ రోడ్డు వేయించాలని మునగల మండల బీసీ సంఘం నాయకులు కోలా ఆంజనేయులు మీడియా ద్వారా అధికారులకు తెలియజేశారు కొంతమంది అధికారులు విని విన్నట్టుగా ఉంటున్నారని ఒక అధికారి గ్రామస్తులు చూసుకోవాలని చెప్పడం మరో అధికారి మా దగ్గర బడ్జెట్ లేదని చెప్పడం స్థానిక ఎస్సై కొంచెం పరిష్కరించినందుకు ప్రజలకు పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా జరుగుతున్నది కానీ బ్రిడ్జ్ దాకా నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తుంది స్కూల్ ఓపెన్ అయినందున ఆటోలు స్కూల్ బస్సులు మరి ఏ ఇతర వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కావడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు గ్రామములో విష జ్వరాలు ఉండటంలో అంబులెన్స్ కూడా వచ్చే పరిస్థితి లేదు దయచేసి మాయందు దయ దయవుంచి స్థానిక మంత్రివర్యులు నీటి పరుల శాఖ మాత్యులు కెప్టెన్ ఉత్తం కుమార్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి వెంటనే ఫార్మేషన్ రోడ్డు వేయించాలని తెలియపరుస్త



## కొత్తపెల్లి మరియు ఎల్కేశ్వరం గ్రామాల్లో వైద్య శిబిరం

### గ్రామాల్లో ముమ్మరంగ వైద్య శిబిరాలు

### ప్రజలు సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురండి

### చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి

జనసముద్రం న్యూస్ భీమారం: భీమారం మండలంలోని కొత్త పెల్లి మరియు ఎల్కేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం నాడు వైద్య శిబిరం ఏర్పాటు చేసినారు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలు జ్వరాలు మరియు అంటు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నందున ముందస్తు చర్యలు భాగంగా స్థానిక నాయకులు చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకుపోగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో మాట్లాడి తక్షణమే గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు కాబట్టి ఈ సందర్భంగా వెంటనే స్పందించినందుకు ఎమ్మెల్యే గారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్తపెల్లి మోహన్ రెడ్డి అశోక్ మహేష్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# ఇండ్ల మధ్యలో తిష్ట వేసిన వరద నీరు

### దుర్వాసనతో పాటు దోమలతో విష జ్వరాలు

### పలుమార్లు చెప్పిన పట్టించుకోని అధికారులు

### లోపించిన పారిశుధ్యంతో అవస్థలు పడుతున్న జనం



చిగురుమామిడి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3: మండలంలోని నవాబుపేట గ్రామంలోని 2వార్డులోని ఇళ్ల మధ్య వరద నీరు చేరి కుంటను తలపిస్తుంది.ఊరు మీద ఉన్న చెత్త చెదారం వచ్చి తమ ఇళ్ల మధ్యలో తిష్ట వేసిందని,దాంతోపాటు పారిశుధ్యం లోపించడంతో దోమలతో సతమతమవుతున్నామని అవార్డు ప్రజలు లబోదిబోమంటున్నారు. ఇండ్ల మధ్యలో ఖాళీగా ఉన్న స్థలంలో చెట్లు,చిత్తడి పెరిగిపోవడంతో విషపురుగులు, పాములు, తెల్లతో ఇంటి నుండి బయట కాలు పెట్టాలంటే భయాందోళనకు గురవుతున్నామని కాశవేని రాజయ్య,గుర్రాల శ్రీనివాస్ రెడ్డి,నాంపల్లి కొమురయ్యలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోజుల తరబడి ఇదే దుస్థితి నెలకొంటుండడంతో ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ఓ వైపు దుర్వాసన,మరో వైపు దోమల బెడదతో అవస్థలు పడుతున్నారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా అధికారులు తమ వైపు కన్నెత్తి చూడడం లేదని ఇనుగాల భూంరెడ్డి,మర్రి బాలయ్య,కూతురు లక్ష్మారెడ్డిలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆయా ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ వంటి సౌకర్యాలు కల్పించడం లేదని ఓట్ల కోసం వచ్చే నాయకులు అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులతో ఇబ్బంది పడుతుంటే గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అధికారులు, ఎందుకు పట్టించుకోవడంలేదని వారు ప్రశ్నిస్తున్నారు.తమ వార్డులో పారిశుద్ధ్య నిర్వహణ పనులు నిర్వహించడం లేదని, పిల్లలు స్కూల్ కు వెళ్లాలంటే బురద నీటిలో నుండి నడివి నడిచి వెళ్లాల్సి వస్తుందని తిరుమల, ఇనుగాల రాధవ్వ,కూతురు సంపత్ రెడ్డి,కాశవేణి శ్రీనివాస్, గుర్రాల రాజయ్య,సంధి శ్రీనివాస్ రెడ్డి,బుర్ర ఎల్లయ్యలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.డ్రైనేజీలు లేని కాలనీలను గుర్తించి వచ్చే నెలలో నిర్మాణం పనులు చేపట్టి దోమలు ఈగలు వ్యాపించకుండా నిలువ నీరు,మురుగు నీరు ఉన్న ప్రాంతాల్లో రసాయనాల పిచికారి, ఆయిల్ బాయిల్స్ వేయాలని ప్రజలు కోరుతున్నారు.కాళీ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని,తమ సమస్యను అధికారులు పట్టించుకోని సిసి రోడ్డుతోపాటు మురికి కాలువను నిర్మించాలని అధికారులను అవార్డు ప్రజలు కోరుతున్నారు.

# జమ్మికుంట లో ప్రణవ్ సుడిగాలి పర్యటన



జన సముద్రం న్యూస్ జమ్మికుంట సెప్టెంబర్3: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీతోపాటు, పిట్టల వాడ, అంబేద్కర్ కాలనీ, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏరియా లో,16 వ వార్డ్ ,మోతుల గూడెం, కాలనీ లో గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలతో నీట మునిగిన ఇండ్లను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ సందర్శించారు. వారి వెంట దేశిని స్వప్న కోటి వైస్ చైర్ పర్సన్ స్థానిక కౌన్సిలర్లు సాయిని రమ, రవి , శ్రీపతి నరేష్,పిట్టల శ్వేతా రమేష్,ఎలగందుల స్వరూప ,శ్రీహరి, దిడ్డి రాము,గుల్లి పుల్లమ్మ మొగిలి, బొంగోని వీరన్న, రవికంటి రాజు, పొన్నగంటి సారంగం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్, గూడెపు సారంగపాణి తో కలిసి పలువురు వరద భాదితులు పరామర్శించడం జరిగింది.ఒడితల ప్రణవ్ బాబుకు వరద బాధితులు తమ సమస్యలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం వర్షాలు వచ్చాయంటే ఇంట్లోకి నీళ్లు వచ్చి వస్తువులన్నీ తడిచిపోతున్నాయని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. ఎగువన ఉన్న మడిపల్లి, కొత్తపల్లి ,శ్రీరాములపల్లి ఏరియా నుండి వరద నీరు దిగువన ఉన్న హౌసింగ్ బోర్డ్ కాలనీలోకి వస్తున్నాయని ,గతంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు వచ్చి వరద కాలువ నిర్మిస్తామని హామీ ఇచ్చారు తప్ప ఇప్పటివరకు పనులను ప్రారంభించలేదని కాలనీవాసులు ప్రణవ్ కు మొరపెట్టుకున్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి అండగా ఉంటుందని, వరద కాలువలు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అందుబాటులో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు బాధితులకు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి రాజేశ్వరరావు, పుల్లూరి సదానందం, ములుగురి సదయ్య ,పూదరి రేణుక శివ , దీక్షిత్ పాతకాల అనిల్, సతీష్ రెడ్డి ,అజయ్ , నవీన్, శ్రీనివాస్ ,అయోధ్య ,సలీం, ముద్దమల్ల ,రవి ,చిన్నింటి నాగేందర్, పాపిరెడ్డి ,దొడ్డే రాజు ,దొడ్డే సదానందం , అశోక్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు సజ్జా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# శ్రీమన్నారాయణ స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆధ్యాత్మిక సమాచారం



జనసముద్రం జిల్లా ప్రతినిధి:ఃఆది మధ్యంతరహితుడు అయినటువంటి స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి ఈరోజు దక్షిణాయనం స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సరం వర్ష ఋతువు మంగళవారం పురస్కరించుకొని కలియుగ ప్రత్యక్ష దైవం, చతుర్దశ భువనాధీశుడు అయినటువంటి శ్రీ స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ప్రాతః కాలం 5 గంటలకు అర్చక స్వాములు సుప్రభాత సేవ నిర్వహించారు.సుప్రభాత సేవ అనంతరం మూడు కోట్ల దేవతలు శ్రీ మహాలక్ష్మి అమ్మవారు కొలువై ఉన్న గొప్రుష్ట దర్శనం చేయించారు.ఈరోజు 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన పురస్కరించుకొని ఆర్చక స్వాములు వేద మంత్రాలతో సువర్ణ బిందె తీర్థమును బంగారపుబావి నుండి తీసుకువచ్చారు.స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఉదయం 6 గంటలకు మాడవీధుల ప్రదక్షణతో అర్చకులు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య స్వామివారికి పలు రకాల పూలదండలతో తోమాల సేవను నిర్వహించారు. ఉదయం 7 గంటలకు స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి వేయి నామాలను స్తుతిస్తూ సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 9.00 గంటలకు పూర్వఫల్గుణి నక్షత్రమును పురస్కరించుకుని శ్రీ గోదాదేవి అమ్మవారికి నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. ఉదయం 10:30 గంటలకు సుదర్శన నారసింహ హవనం నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని మణిమయ వజ్ర శోభిత స్వర్ణ ఆభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి శ్రీవారి వైభోత్సవ మండపం నందు కొలువు తీర్చి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణమహోత్సవాన్ని అర్చకస్వాములు అంగ రంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్నితిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరిలో జరుగుతున్న నిత్యాన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈరోజు 6:30 గంటలకు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామివారికి మాడవీధుల్లో ఊరేగిస్తూ భక్తులందరూ గోవింద నామాలను పటిస్తూ మేళ తాళాల మధ్య వేదమంత్రోచారణలతో స్వర్ణ గిరీష్యునికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం సహస్ర దీపాల మధ్య ఉన్న ఊయలలో స్వామి వారు ఉదయదేవేరుల సమేతంగా ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు వేదమంత్రాలతో స్వామివారిని కీర్తించి సుస్వరంగా నాదస్వరాన్ని వినిపించారు.

# మా డిగ్రీ కళాశాల మకే కావాలి

### -బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్



యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-భారతీయ జనతా యువ మోర్చా బీజేవైఎం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లోని కార్యాలయ అధికారి జగన్మోహన్ కి మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ డిగ్రీ పురుషుల గురుకుల కళాశాలను అనంతారం,భువనగిరి మండలం యాదాద్రి భువనగిరి జిల్లా నుండి తరలించకుండా ఆపాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బిజెవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బిసి సంక్షేమ పురుషుల డిగ్రీ కళాశాల ను కందుకూర్ మండలం,మహేశ్వరం నియోజకవర్గం రంగారెడ్డి జిల్లాకు తరలించడాని తీవ్రంగా ఖండిస్తున్నాం.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కాలం నుండి జిల్లా నుండి ప్రభుత్వ విద్యాసంస్థలను తలరించే ప్రయత్నం కొనసాగుతూనే ఉంది.యాదగిరిగుట్ట మెడికల్ కళాశాల తరలిస్తుంటే ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఏం చేశారు.అదేవిధంగా భువనగిరి నుండి అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ తరలిస్తుంటే ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి ఏం చేశారు.బీజేవైఎం ఉద్యమాలు చేసి ఆ రెండు విద్యాసంస్థలను రక్షించుకుంది.అదేవిధంగా ఈ మహాత్మ జ్యోతిబాపూలే ప్రభుత్వ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను రక్షించుకుంటాం అయ్యా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మీరు ఇకనైనా నిద్ర మత్తును వీడండి.ఈ నియోజకవర్గంలో విద్యారంగం ఎలా భ్రష్టు పడుతుందో చూడండి.ఈ డిగ్రీ కళాశాల ఆపడానికి మీకు వారం రోజులు టైం ఇస్తున్నాం లేనియెడల సోమవారం రోజు మీ క్యాంప్ ఆఫీస్ ముట్టడించడానికి బీజేవైఎం కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారు.కుంభం అనిల్ కుమార్ రెడ్డి దయచేసి కళాశాల రక్షించండి అని ఆయన డిమాండ్ చేశారు" మా డిగ్రీ కళాశాల మాకే కావాలి " అనే నినాదంతో ఉద్యమాన్ని ప్రారంభిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు బూరుగు మణికంఠ,మంగు నర సింహా రావు, బట్టు క్రాంతి,పల్లెపాటి వేణుగోపాల్,రాళ్లబండి కృష్ణ చారి,కానుకుంట్ల రమేష్, కొలిచేలిమ మల్లిఖార్జున్,భువనగిరి సిద్దు గౌడ్,నూనె బాలకృష్ణ,బొజ్జ శివప్రసాద్ పాల్గొన్నారు.

# ఏసీపి ప్రశాంత్ రెడ్డి నీ పరామర్శించిన ప్రముఖ ఆర్టిస్ట్ అంబాల ప్రభాకర్



జనసముద్రం న్యూస్ కమలాపూర్ సెప్టెంబర్ 3:కమలాపూర్ మండలం శనిగరం గ్రామానికి చెందిన ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి తండ్రి పింగిలి జగన్మోహన్ రెడ్డి పది రోజుల క్రితం గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న ప్రముఖ చిత్రకారుడు అంబాల ప్రభాకర్ (ప్రభు) మంగళవారం రోజు తమ నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇనుగాల సతీష్, మేకల శివ, ఇనుగాల కృష్ణ పాల్గొన్నారు.





## నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 03:-ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా మునిసిపల్ కార్యాలయం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని,ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డీసీ జగన్, అశోక్ రెడ్డి హరిలాల్ ,దేవేందర్ రెడ్డి ప్రభుదాస్ ,మాజీ కార్పొరేటర్,రామారావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, బద్రుద్దిన్ నవీన్ గౌడ్ ,కాసం మహిపాల్ రెడ్డి ,మహేష్ గౌడ్, ఇంద్రయ్యా బోదాసు నరేష్ , గిల్బర్ట్ మహేష్ ,కొండల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

వినాయక చవితి నిమర్జనం ఏర్పాట్ల కోసం కాప్రా చెరువులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుషాయిగూడ సిఐ అంజయ్య కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువుల వద్ద జాగ్రత్తలు, భక్తులకు నిమజ్జనం సమయంలో ఇలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు.

## గురుకుల కళాశాల లో స్పాట్ కౌన్సిలింగ్

### టి.యస్.డబ్ల్యు.ఆర్.ఎస్. ప్రిన్సిపాల్ సి హెచ్ లచ్చయ్య



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 3 సెప్టెంబర్

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట మున్సిపల్ ఆవాస ప్రాంతంలో గల (టి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్) తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, కళాశాల (బాలురు) లో ఇంటర్ ఎంపీసీ, బైపీసీ కోర్సులలో ఖాళీలు ఉన్నాయని సదరు సామాజిక వర్గానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలతో పాటుగా ఓసి కమ్యునిటీ కి చెందిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని టి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్.కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.లచ్చయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు తమ పదవ తరగతి సర్టిఫికెట్లతో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో తేదీ:4-సెప్టెంబర్-2024 న కళాశాలలో నిర్వహించే "స్పాట్ కౌన్సిలింగ్" కు హాజరు కావాలని, ఆయా సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని టి యస్ డబ్ల్యు ఆర్ ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు



### చిన్న వయసైనా పెద్ద మనసున్న చిట్టితల్లి ముత్యాల సాయి సింధు.

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 3

మహబూబాబాద్ జిల్లాకు చెందిన%ొ%ఈ పదో తరగతి విద్యార్థిని వరద బాధితుల సహాయార్థం%ొ%తన కిట్టీ బ్యాంక్ నుండి రూ.3000 అందజేసింది.సాయి సింధు కు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు



## కేంద్రమంత్రి బండి సంజయ్ ని కలిసిన ఆర్.బి.ఎస్.కె కాంట్రాక్టు ఉద్యోగులు

### సమస్యలు పరిష్కరించాలని వినతి

జనసముద్రం న్యూస్:(సెప్టెంబర్ 3) హుజురాబాద్ ప్రతినిధి.కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ని ఆర్.బి.ఎస్.కే ఉద్యోగులు కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆర్.బి.ఎస్.కే ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతి నిధులు కాంట్రాక్టు ఉద్యోగుల అందరిని రెగ్యులరైజ్ చేయాలని,సమాన పనికి సమాన వేతనము కల్పించాలని,ఉద్యోగ భద్రత తో పాటు హెల్త్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించి,మహిళ ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని,రిస్క్ అలవెన్స్ ఉండాలని,కారుణ్య నియామకాలు కల్పించాలని కోరారు.అదే విధంగా ఏడు నెలల ఏరియ ఎర్స్ బకాయిలు చెల్లించాలి,గత తొమ్మిది సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగులకు బదిలీ అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఉద్యోగులు బండి సంజయ్ కి విజ్ఞప్తి చేశారు.ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆర్.బి.ఎస్.కె ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఆర్.బి.ఎస్.కె మెడికల్ ఆఫీసర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ గుండా రవీందర్,డాక్టర్ వి మోహన్ రావు,గౌరవాధ్యక్షులు డాక్టర్ దుర్గాప్రసాద్,కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి,కృష్ణ జలాల సాధన కోసం, మూసీ ప్రక్షాళనకై నిర్వహిస్తున్న సదస్సును జయప్రదం చేయండి

**-మూసీ ప్రక్షాళన - గోదావరి కృష్ణ జలాల సాధన వేదిక జిల్లా కో- కన్వీనర్ కొండమడుగు నర్సింహ్మా పిలుపు**

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి:-గోదావరి,కృష్ణా జలాల సాధన కోసం,మూసీ ప్రక్షాళనకై ఈనెల 6 వ తేదీన వలిగొండ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న " సదస్సు " ను జయప్రదం చేయాలని మూసీ ప్రక్షాళన - గోదావరి,కృష్ణ జలాల సాధన వేదిక జిల్లా కో- కన్వీనర్ కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు.మంగళవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో మూసీ ప్రక్షాళన - గోదావరి కృష్ణ జలాల సాధన వేదిక ఆధ్వర్యంలో సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గత 30,40 సంవత్సరాల పోరాట ఫలితంగా మూసీ ప్రధాన కాలువకు అనుసంధానంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో బునాదిగాని కాలువ,భీమలింగం కాలువ,ఆసిఫ్ నగర్ కాలువ,ధర్మారెడ్డి పల్లి కాలువ,పిల్లాయిపల్లి కాలువలు ఏర్పడినాయని అన్నారు.కానీ నేటికీ ఏండ్లు గడుస్తున్నా కాలువల నిర్మాణం,నిర్వహణ మాత్రం నేటికీ పూర్తిస్థాయిలో పూర్తికాక అస్తవ్యస్తంగా ఉన్నాయని ఆవేదన వెలిబుచ్చారు.పాలకులు కాలువల నిర్వాణ విషయంలో పూర్తి చేసే విషయంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.ఇప్పటికైనా పాలకులు కాలువల పూర్తి కోసం,నిర్వహణ కోసం తగిన బాధ్యత తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.మరో పక్క మూసీ నీరు నేడు అనేకమంది పరిశ్రమ పెట్టుబడిదారులు తమ పరిశ్రమల నుండి వెలువడే రసాయనాలను వదలడం వల్ల ఆ నీరును కలుషితమై కాలకూట విషయముగా మారాయని ఆవేదన వెలిబుచ్చారు.ఆ నీరుతో పండిన పంటలు తింటే అనేక జబ్బులు వస్తాయని శాస్త్రవేత్తలే చెప్తున్నారని నర్సింహ తెలియజేశారు. నిరంతరం మూసీ ప్రాంతంలో నివసించే రైతులు,వృత్తిదారులు,మత్స్య కార్మికులు,గీత కార్మికులు అనేక జబ్బుల పాలు అవుతున్నారని,వ్యవసాయ కార్మికులు చర్మ వ్యాధులకు,క్యాన్సర్ మరియు



ఇతర జబ్బులకు గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.మూసీ కాలుష్యం అరికట్టాలన్న,మూసీ ప్రాంత ప్రజలను రక్షింపబడాలన్న మూసీ నీళ్లకు ప్రత్యమ్నయంగా గోదావరి,కృష్ణ జలాలను అందించడమే మార్గమని వీటి సాధన కోసమే ఈ నెల 6 వ తేదీన వలిగొండ పట్టణంలో నిర్వహిస్తున్న సదస్సులో మూసీ ప్రాంత రైతులు ,వ్యవసాయ కూలీలు,వృత్తిదారులు,మూసీ జల కాలుష్యాన్ని వ్యతిరేకించే అన్ని రాజకీయ పార్టీలు ,ప్రజాసంఘాల నాయకులు పాల్గొని ఈ సదస్సును జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో వేదిక జిల్లా నాయకులు దయ్యాల నర్సింహ,మాజీ సర్పంచ్ బొల్లేపల్లి కుమార్,పాల సంఘం మాజీ చైర్మన్ ఎదునూరి మల్లేశం,నీటి సంఘం మాజీ చైర్మన్ గును గుంట్ల శ్రీనివాస్,వేదిక మండల నాయకులు,రైతులు అబ్దుల్లాపురం వెంకటేష్, ఎండి. జ హంగీర్, కడారి కృష్ణ,పాల సంఘం డైరెక్టర్స్ తోటకూర మల్లేశం,గంగనబోయిన పాండు, గంగన బోయిన బాలనరసింహ,బొల్లెపల్లి ప్రవీణ్,నానపురం నాగయ్య,పిట్టల కృష్ణ,నానపురం అశోక్,తెల్జీరి రాములు,లక్ష్మయ్య,మానపాటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతరించి పోతున్న చెరువులను భూ కబ్జా దారుల నుండి కాపాడుకుందాం

### హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3 మహబూబాబాద్ జిల్లా టౌన్ లోప్రకృతి ప్రేమికుడు ప్రజా హృదయం వ్యవస్థాపకులు హరిత మిత్ర అవార్డు గ్రహీత మానుకోట వనజీవి వనమిత్ర దైద వెంకన్న స్రవంతి దంపతుల చిన్నారుల పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమానికి ఆహ్వానించగా విచ్చేసిన సంఘమిత్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కొమిరే ఉప్పలయ్య మాట్లాడుతూ"పుట్టినరోజు పెళ్లిరోజు,రాఖీ రోజు, శుభ మరియు అశుభ కార్యక్రమాల వంటి రోజులలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని,ప్రకృతిని ప్రాకృతిక శక్తులను దైవ స్వరూపాలుగా ఆరాధించే భారతీయ సంస్కృతిని ముందుకు తీసుకుపోవాలని,స్వార్థపూరిత ప్రయోజనాల కోసము పర్యావరణ నాశనం చేయడం వలన ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయని, భూ కబ్జా దారుల నుండి చెరువులు,కుంటలను కాపాడుతూ,పర్యావరణ పరిరక్షణ మన అందరి సామాజిక బాధ్యత అని దానితో పాటుగా వన్య జీవుల పట్ల ప్రేమ దయ,సానుభూతి కలిగి ఉండాలని,మానుకోట ప్రాంతంలో పర్యావరణ కమిటీలను ఏర్పాటు చేసి మొక్కలు నాటి సంరక్షిస్తున్న ధైద వెంకన్న తన చిన్నారుల పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటడం అభినందనీయమని వారిని ఆదర్శంగా తీసుకొని మనమందరము ముందుకు పోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుక్కల ఉప్పలయ్య,జలగం వీరాస్వామి,దోసపాటి మల్లన్న,పిరోజ్ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుల పార్థివ దేహాలను సందర్శించి నివాళులర్పించి పాడే మోసిన చిలువేరు సమ్మి గౌడ్

**మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చి ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ - చిలువేరు సమ్మయ్య గౌడ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోకేసముద్రం పట్టణం ఎర్రగడ్డ కాలనీకి చెందిన సింగంశెట్టి కృష్ణమూర్తి వారి కుమారులు బ్రతుకుతెరువు కోసం అంబేద్కర్ సెంటర్లో కుసుమ కంగన్ హాల్ పెట్టుకుని వారి కుటుంబం జీవనం కొనసాగిస్తుండగా ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వరద ఉధృతిలో షాపులోని సరుకులనన్నీ కొట్టుకొని పోగా నష్టం జరిగిందన్న బాధలో గుండెపోటుకు గురై మృతి చెందగా మంగళవారం వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులు మృతుని భార్య లక్ష్మి, కుమారులు అనిల్ మధుకర్ కుమార్తెలు మణెమ్మ శ్రీలత లను పరామర్శించి ఓదార్చి అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, అదేవిధంగా జమలాపురం గ్రామం కి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది ఈదుల ప్రభాకర్ తండ్రి ఈదుల కొమురయ్య మృతిచెందాగా విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులు మృతుని భార్య పద్మ, కుమారులు ప్రభాకర్, యాకన్న,వెంకటేష్, కూతురు రజితలను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉండి ఆర్థికంగా తోడ్పడుతానని



తెలిపారు సమ్మి గౌడ్ పౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్...ఈ పరామర్శలో వారి వెంట సమ్మి గౌడ్ ఫౌండేషన్ సభ్యులు గండి వీరేందర్,కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్, ఆగే రాము, ఖాసీం, ఆగే చిన్న వెంకన్న,మదార్,జల్లంపల్లి సుధాకర్,జల్లంపల్లి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు...

## వర్ష బీభత్సం, వరదల తో ఇబ్బందులు పడుతున్న సమయంలో కూడా కేసు వాయిదాలు నిర్వహిస్తున్నకన్జ్యూమర్స్ ఫోరం.

జన సముద్రం సెప్టెంబర్ 3 బ్యూరో చీఫ్ టి జి %ఉ%ఎ పిగత నాలుగు సంవత్సరాల క్రితం 2020 లోభద్రాచలం గ్రామానికి చెందినఆర్ లక్ష్మి%ష%/0 రవికుమార్ కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ భద్రాచలం బ్రాం చ్ లో అకౌంట్ నెంబరు 62097222511 నుండి తనకు తెలియకుండా లక్ష రూపాయలకు పైగా సొమ్ములు ఇతర వ్యక్తులు లక్ష్మి అకౌంట్ నుండి డ్రా చేసు కున్నారు. తన ఎకౌంటు అప్ డేట్ చేసుకున్నప్పుడు తన డబ్బు పోయిన విషయం తెలుసుకున్న .లక్ష్మి తనకు జరిగిన నష్టాన్ని తెలియజేస్తూ న్యాయం చేయమని బ్యాంక్ మేనేజర్ కు దరఖాస్తు చేసుకున్నది. బ్యాంకు నుండి ఏ విధమైన సమాధానం రాకపోవడంతో జిల్లా కన్స్యూమర్స్ ఫోరంకు దరఖాస్తు చేయడంతో, అనేక వాయిదాలు నడిచిన అనంతరం న్యాయంలక్ష్మి వైపు ఉండడంతో వడ్డీతో సహా లక్ష్మికిసొమ్ములు చెల్లించమని జిల్లా నియోగదారులన్యాయస్థానం తీర్పు ఇచ్చింది. ఆ తదుపరి బ్యాంకు వారు స్టేట్ కన్స్యూమర్స్ ఫోరం కు వెళ్లగా స్టేట్ ఫోరం మళ్ళీ జిల్లా ఫోరంలోని పున పరిశీలించమని ఆదేశించడంతో , గతంలో న్యాయం చేసిన జిల్లా ఫోరం స్టేట్ ఫోరం ఒత్తిడితో గతంలో తానిచ్చిన తీర్పుకు విరుద్ధంగా కేసు కొట్టి వేస్తూబాధితురాలులక్ష్మికి జిల్లా కన్స్యూమర్స్ ఫోరం అన్యాయం చేసింది. బాధితురాలు లక్ష్మి మళ్లీ స్టేట్ ఫోరం లోనే ఈ కేసు నడిపిస్తున్నది. తుఫాన్, వర్ష బీభత్సం, వరదల తో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఈ సమయంలో స్టేట్ కన్స్యూమర్ ఫోరం సెప్టెంబరు3 వ తేదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వాయిదా జరగడంతో భారీ వర్షాలు, వరదలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, రవాణా సౌకర్యాలు కూడా అంతంత మాత్రంగానే ఉండటంవల్ల దయచేసి కేసువాయిదా చేయమని బాధితులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోరగా అక్టోబర్ 15వ తేదీ కి ఈ కేసు వాయిదా వేయడం జరిగింది.సుమారు 4 సంవత్స రాల క్రితం బ్యాంకులో సొమ్ములు పోగొట్టుకున్న మహిళా బాధితురాలు, ఈ కేసు వాయిదాల నిమిత్తం జిల్లా ఫోరంకు, స్టేట్ ఫోరంకు అనేకసార్లు తిరగడం వల్ల రవాణా ఖర్చులు మరియు న్యాయవాది ఖర్చులు కలిపి లక్ష రూపాయలకుమించి ఖర్చు అయినవి .కేవలం వినియోగదారుల అవసరాల కోసం ప్రభుత్వాలు ఏర్పాటుచేసిన వినియోగదారుల న్యాయ స్థానాలు నియోగదారుల వైపు న్యాయం ఉన్నప్పటికీ బాధితులకు న్యాయం జరగడం లేదని, ప్రజలు ఆవేదన చందుతున్నారు.దొంగల భయంతో ప్రజలు తమసొమ్ములు బ్యాంకు లలో దాచు కుంటారు. అక్కడే రక్షణ లేకపోతే ప్రజలు తమ సొమ్ము లు ఎక్కడ దాచుకోవాలని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో న్యాయస్థానాలు, ప్రభుత్వాలు చొరవ తీసుకొని విని యోగదారులకు సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



### వరద కాలువలు నిర్మాణానికి కృషి చేస్తా. ప్రజలు అప్రమత్తంగా ఉండండి ప్రభుత్వం అండగా ఉంటుంది.

జనసముద్రం న్యూస్:(సెప్టెంబర్ 3) హుజురాబాద్ ప్రతినిధి. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీతోపాటు, పిట్టల వాడ,అంబేద్కర్ కాలనీ, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏరియా లో,16 వ వార్డ్,మోతుల గూడెం, కాలనీ లో గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలతో నీట మునిగిన ఇండ్లను హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ సందర్శించారు.ఈ సందర్భంగా పలువురు వరద భాదితులు ప్రణవ్ కు తమ సమస్యలు తెలియజేశారు.ప్రతి సంవత్సరం వర్షాలు వచ్చాయంటే ఇంట్లోకి నీళ్లు వచ్చి వస్తువులన్నీ తడిచిపోతున్నాయని,ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు.ఎగువన ఉన్న మడిపల్లి,కొత్తపల్లి శ్రీరాముల పల్లి గ్రామాల నుండి వరద నీరు దిగువన ఉన్న హౌసింగ్ బోర్డ్ కాలనీలోకి వస్తున్నాయని.గతంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు వచ్చి వరద కాలువ నిర్మిస్తామని హామీ ఇచ్చారు తప్ప ఇప్పటివరకు పనులను ప్రారంభించలేదని కాలనీవాసులు ప్రణవ్ కు మొరపెట్టుకున్నారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి అండగా ఉంటుందని,వరద కాలువలు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అందుబాటులో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు బాధితులకు సహాయ సహకారాలు అందించాలని అన్నారు.వోడితల ప్రణవ్ వెంట మున్సిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# భారీ వర్షాల,వరదల నేపథ్యంలో జిల్లా లో పర్యటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.

### జిల్లా అధికారులతో సమీక్ష..సమావేశం





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3

భారీ వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది సీతారం తండ ముంపు గ్రామాన్ని సందర్శించి...బాదితులకు మనోధైర్యాన్ని నింపిన ముఖ్యమంత్రి. మరిపెడ – పురుషోత్తమాయ గూడెం జాతీయ రహదారి వరదల కారణంగా కొట్టుకు పోయిన రోడ్లను పరిశీలించిన ముఖ్యమంత్రి ఇండ్లు నష్టపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు. ...చనిపోయిన వారికి 5 లక్షల నష్టపరిహారంపది రోజుల వరకు నిత్యావసర సరకులు ఉచితంగా పంపిణీ...కుటుంబానికి పది వేల చొప్పున తక్షణ సహాయం ..ఆకేరు వాగులో పంటనష్టం అయిన వారికి ఎకరానికి పదివేల చొప్పున ఆర్థిక సహాయం.పశు నష్టం, పంట నష్టం ఇతర వాణిజ్య పంటల నష్టం పై ప్రత్యేక సర్వే నిర్వహించి పరిహారం అందజేస్తాం.ఆకేరు వాగు పొంగి ఇండ్లలోని పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ కార్డులు,సర్టిఫికెట్లు తడిచిపోయినందున ఒకే ఎఫ్.ఐ.ఆర్ దాఖలు చేసి అందరికి నూతన కార్డులు, సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆదేశాలు ....ఆకేరు ప్రవాహం నీటి నియంత్రణ పై శాస్త్రీయంగా అంచనా వేసి నూతన వంతెనను నిర్మించాలని సంబంధిత అధికారులకు ఆదేశం,జిల్లాలో 28 సెంటిమీటర్ల వర్షం కురిసినప్పటికీ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించారు...అయినా ప్రాణ నష్టం జరగడం బాధాకరమన్నారు,జిల్లాలో 4గురు చనిపోయారు.. అందులో ఇద్దరు ఈ జిల్లా వాసులు, మరో ఇద్దరు ఖమ్మం జిల్లా వాసులు మహబూబాబాద్ జిల్లాలో సుమారు 30 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది... 680 మందికి పునరావాసం కల్పించాం..సీతారామతండా లో వరద సమయంలో ప్రజలకు అండగా నిలబడ్డ ఎస్సై నగేష్ కి అభినందనలు... చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తాం...ఆకేరు వాగు వరద బారిన పడుతున్న 3 తండాలను సురక్షితమైన ప్రాంతానికు తరలించాలని కలెక్టర్ ను ఆదేశించారు.. పంట నష్టం జరిగిన ప్రతి ఎకరానికి పదివేల సాయం...జాతీయ విపత్తు గా ప్రకటించాలని ప్రధాని కి లేఖ రాశాం...జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి రాష్ట్రానికి రావాలని ప్రధానమంత్రి ని కోరుతున్నాం...వరదతో చేరిన బురదను తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి...దోమల నివారణ చర్యలు తీసుకోవాలి..నష్టం జరిగిన ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఇతర ప్రాంతాల నుంచి అధికారులను రప్పించుకోవాలి. కూలిపోయిన విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్ధరించాలి...వరద ప్రమాద ప్రాంతాలు, ప్రమాదానికి కారణాలు, వాటిని ఎదుర్కొన్న తీరుపై బ్లూబుక్ ను తయారు చేసుకోవాలి... వాటిని కలెక్టరేట్లలో ఉంచాలని హైడ్రా తరహా లో జిల్లా లో ఒక వ్యవస్థ ను కలెక్టర్లు ఏర్పాటు చేసుకోవాలి. ..చెరువులను ఆక్రమించుకోవడం క్షమించరాని నేరం...చెరువు ల ఆక్రమణలపైన రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపడతాం చెరువుల ఆక్రమణలో ఎంతటి వారున్నా వదిలి పెట్టం. చెరువుల ఆక్రమణకు సహకరించిన అధికారులపైన చర్యలు తీసుకోవాలి...చెరువులు, నాలాల ఆక్రమణల జాబితా సిద్ధం చేయాలి...అక్రమ నిర్మణాల వల్లనే ఖమ్మంలో వరదలు వచ్చాయి... ఆక్రమణల తొలగింపునకు పక్కా ప్రణాళిక...స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు వరద బాధితులకు సాయం కోసం ముందు కు రావాలి, ఎడతెరిపి లేని వర్షాలు వరద బీభత్సం తీవ్ర నష్టం మిగిల్చిందని ప్రధాని నరేంద్ర మోదీ ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి అందించాలని తక్షణ సహాయము అందించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ భూములు కుంటలు చెరువులను యధేచ్చగా కబ్జా చేసిన భూ కబ్జాదారుల పై చర్యలు తీసుకుంటాం.జల ప్రలయంలో మృతి చెందిన ప్రతి ఒక్కరికీ 5 లక్షల రూపాయల పరిహారం అందిస్తాం. ..పురుషోత్తమాయగూడెం ఆకేరు వాగులో మృతి చెందిన తండ్రి కూతురు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తాం.వరద ప్రవాహంలో సర్వం కోల్పోయిన మూడు తండాలకు చెందిన ప్రజలకు సురక్షిత ప్రాంతంలో ఒకే చోట కాలనీ రూపంలో ఇల్లు నిర్మిస్థాం.వరదల్లో మృతి చెందిన పశువులకు 50 వేల రూపాయలు...మేకలు... గొర్రెలకు నష్టపరిహారం అందిస్తాం...వరద ప్రవాహంలో 30 వేల ఎకరాలలో పంటల నష్టం జరిగిందని ప్రతి ఎకరాకు పదివేల రూపాయల పంట పరిహారం అందిస్తాం.ధ్వంసమైన రహదారులు ఇల్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా సహాయాన్ని అందిస్తాం.హైదరాబాద్ లో హైడ్రా తరహా ప్రక్రియను మహబూబాబాద్ లో కూడా అమలు అమలు చేస్తామన్నారు, వరద బాధితుల కోసం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగులు ఒక్కరోజు మూలవేతనాన్ని విరాళంగా ఇవ్వడం హర్షించదగ్గ విషయం మన్నారు, మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఏడవ తరగతి విద్యార్థిని సాయి సింధు, తన కిట్టి బ్యాంక్ బ్యాలెన్స్ 3వెలు ముఖ్యమంత్రి సహాయనిధి, వరద బాధితుల సహాయార్థం అందజేశారు,రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..భారీ వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురి అయిన రైల్వే ప్రయాణీకులు 17వందల మందిని సురక్షిత ప్రాంతాలకు పంపి వారికి కావాల్సిన ఆహారం, వసతి అందించి జిల్లాలో ఆస్తి,ప్రాణ నష్టం తగ్గించిన అధికంగా లేకుండా ముందస్తు ప్రణాలికలతో పనిచేసిన జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు, వరదలు కారణంగా నష్ట పోయిన వారి వివరాలు తెలుసుకుంటూ క్షేత్ర స్థాయిలో ఆదేశాలు జారీ చేస్తూ, నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి గారికి జిల్లా పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర గ్రామీణ మంచినీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ...విపత్తులు సంబవించినపుడు నష్ట నివారణ కోసం ప్రత్యేక అన్ని విభాగాలతో ప్రత్యేక కో..ఆర్డినేషన్ కమిటీ నియమించాలన్నారు. జిల్లా లో జరిగిన ప్రాణ,పశు,ఆస్తి,పంట,రోడ్లు,చెరువులు నష్టం యొక్క పూర్తి వివరాలు సేకరించాలన్నారు. జిల్లా లో వర్షాల కారణంగా ముందస్తు ప్రణాళికలతో పనిచేసిన వారి సేవలు మరువలేనివి అన్నారు..ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, విప్ డాక్టర్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, సంబధిత అధికారులు. పాల్గొన్నారు.

# ధర్నా ప్రెస్‌నోట్ తొలగించిన డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలి.

**ఆసుపత్రిలో ఉన్న డ్రైవర్‌ను ఆదుకోవాలి.**

**పార్వతీపురం టిడిపి ఎమ్మెల్యే బోనెల విజయచంద్రపై చర్యలు తీసుకోవాలి**

**-హైర్‌బస్ వర్కర్స్ యూనియన్ డిమాండ్**




జనసముద్రం న్యూస్, మద్దిలపాలెం,విశాఖపట్నం,సెప్టెంబర్3 మద్దిలపాలెం వద్ద గల విశాఖపట్నం వన్ డిపోలో పార్వతీపురం టిడిపి ఎమ్మెల్యే వద్ద పనిచేస్తున్న ఐదుగురు అద్దెబస్ డ్రైవర్లను యజమాని ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా విధుల నుంచి తొలగించడాన్ని హైర్‌బస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.జె.ఎ.అప్పారావు, రాష్ట్ర అధ్యక్షులు పి.సత్యన్నారాయణ, ఎపిపిటిడి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తులసీరాంలు తీవ్రంగా ఖండించారు. అద్దెబస్ యజమాని టిడిపి ఎమ్మెల్యే బోనెలా విజయచంద్ర చర్యలను ఖండిస్తూ మంగళవారం విశాఖ వన్ డిపో గేటు ఎదుట ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 3నెలల క్రితం శ్రీకాకుళంలో బస్ ప్రమాదం జరిగి డ్రైవర్ శ్రీనివాస్‌ను కనీసం హాస్పిటల్‌కు కూడా తీసుకువెళ్ళలేదన్నారు. డ్యూటీలో చేయి, కాలువిరిగి హాస్పిటల్‌లో వైద్యం పొందుతుంటే నేటికీ ఆర్టీసి అధికారులు, బస్ యజమాని కనీసం పరామర్శచేయకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. బోనెల విజయచంద్ర వద్ద 6 బస్సులు ఆర్టీసిలో అద్దెకు తిప్పుతున్నారు. ఈయన ఆర్టీసి సంస్థతో జరిగిన అగ్రిమెంటులో కార్మిక చట్టాలు, హాలీడేస్, వేతనాలు అమలు చేయాలని వ్రాతపూర్వకంగా ఉన్నా వేటినీ కూడా అమలు చేయటం లేదు. పైగా 5గురు డ్రైవర్లును అక్రమంగా తొలగించారు. గత 20 సంవత్సరాల నుండి వీరు పనిచేస్తున్నా ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా తొలగించడం భావ్యం కాదన్నారు. కూర్మన్నపాలెం, అనకాపల్లి డిపోల్లో కొంత మంది అద్దెబస్సుల ఓనర్స్ మూడు నెలలుగా జీతాలు ఇవ్వలేదు. కార్మికులను వేధిస్తున్న అద్దెబస్సుల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, ప్రమాదం జరిగితే పూర్తిబాధ్యత బస్ యాజమాన్యమే వహించాలని డిమాండ్ చేసారు. ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న కార్మికుడికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కార్మికులందర్నీ యధావిధిగా కొనసాగించాలని లేనిపక్షంలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అర్జున్, రవి, శంకర్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి రుణం తీర్చుకోవాలంటే పర్యావరణం కోసం మొక్కలు నాటండి. అడిషనల్ ఎస్పీ ఎ .హనుమంతు

జన సముద్రం న్యూస్,03సెప్టెంబర్,అనంతపురం ప్రకృతి రుణం తీర్చుకోవాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని గుంటూరు జిల్లా అడిషనల్ ఎస్పీ ఏ. హనుమంతు గారు పిలుపునిచ్చారు .స్థానిక గుత్తి రోడ్డు సమీపంలో ప్రముఖ ధ్యాన మాస్టర్ హనుమంతు గారు "ఉచితముక్కల పంపిణీ నర్సరీ కేంద్రము"ను అడిషనల్ ఎస్పీ హనుమంతు గారి చేతుల మీదుగా ప్రారంభించారు .ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ సభలో ప్రముఖ పద్య గాయకుడు అహ్మద్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా గుంటూరు జిల్లా అడిషనల్ ఎస్పీ హనుమంతు, తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి ,ప్రముఖ జ్ఞాన మాస్టర్లు ప్రకృతి ప్రేమికులు భాస్కర్ నాయుడు, రమణమూర్తి ,హరి,అనంతపురము డిస్కవరి ఛానల్ అనిల్ కుమార్ ,జై కిసాన్ ఓబులేసు మాట్లాడుతూ మనిషి తనలో ఉన్న అజ్ఞానాన్ని పోగొట్టుకోవాలంటే సుభాష్ పత్రి గారి జ్ఞానమార్గం ఒకటే పరిష్కారం. చెట్లు చెడుగాలిని స్వీకరించి ప్రాణవాయువుని ఏ విధంగా వదులుతుందో అదే విధంగా మనుషులు చెడు ఆలోచనలు మాని మనిషి జ్ఞానం సంపాదించినప్పుడే మనం చేస్తున్న సేవలోనే దైవత్వం కనిపిస్తుంది అని అన్నారు ఇప్పటికే మానవ తప్పిదాల వల్ల ఉన్న చెట్లను నరకడం వలన పర్యావరణం క్షీణించి భూతాపం పెరిగి ప్రకృతి ప్రళయంగా మారుతున్నది భవిష్యత్ తరాల వారికి మంచి వాతావరణ కల్పించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కల్ని నాటాలని అన్నారు ,ధ్యాన మాస్టర్ హనుమంతు ఇప్పటివరకు రెండు లక్షల 90 వేల మొక్కలను ఉచితంగా పంపిణీ చేసి ,వాటిని నాటించి ప్రకృతి రుణం తీర్చుకుంటున్నారని అభినందించారు .ఈ కార్యక్రమంలో నగేష్, ఈ. రామాంజనేయులు, నాగభూషణం ,ఆనంద్, విజయభాస్కర్ రెడ్డి ,శాంతి,లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా నల్లపాటి ఉమా -సాయిమేఘన పెండ్లి రోజు వేడుకలు

**-ఇందిరా,శనిగల రాధాకృష్ణ అనాధ శరణాలయాలలో నిత్యావసరాల సరుకులు అందజేత**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మునగాల సెప్టెంబర్ 3మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మాజీ జడ్పిటిసి సభ్యురాలు నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ ల రెండో కుమారుడు నల్లపాటి వీర వెంకట ఉమామహేష్, సాయిమేఘన దంపతుల పెండ్లి రోజు సందర్భంగా మునగాల మండల పరిధిలో ముకుందాపురం ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో మరియు కోదాడ శనిగల రాధాకృష్ణ మానసిక వికలాంగులకు అశ్రయంలో ప్రముఖ వ్యాపారవేత్త నల్లపాటి శ్రీనివాస్ 10,000/పది వెయ్యిల రూపాయల విలువగ నిత్యావసరాల సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లపాటి యువసేన నాయకులు అక్కినపల్లి రవి,కాసర్ల సీతాయ్య,సోమపంగు గోపి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ స్తంభం ఎక్కి ఆత్మహత్య కు పాల్పడ్డ వ్యక్తి



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 3, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్. పట్టణంలోని 9వ వార్డు లో నివసిస్తున్న బాణావత్ హనుమంతు నాయక్ కరెంట్ స్తంభం ఎక్కి ఆత్మహత్య చేసుకోబోయాడు. వివరాల్లోకి వెళితే కుటుంబ పోషణ నిమిత్తం హనుమంతు నాయక్ హైదరాబాద్ లో ఆటో నడుపుతూ గత కొన్ని రోజులుగా జీవనం సాగిస్తున్నాడు. సోమవారం మాచర్ల కు వచ్చిన అతను ఇంట్లో ఉన్న భార్యతో గొడవపడి తీవ్ర మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకునేందుకు సమీపంలో ఉన్న కరెంట్ స్తంభాన్ని ఎక్కాడు. స్థానికులు విషయం పోలీసులకు సమాచారం అందించారు. దీంతో విషయం తెలుసుకున్న అర్బన్ సీఐ ప్రభాకర్ రావు సంఘటనా స్థలానికి చేరుకుని హనుమంతు కి నచ్చజెప్పటంతో కిందకు దిగాడు.



## ఎల్ఐసి కార్యాలయంలో జరిగిన 68వ వారోత్సవాలు

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 3, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్. ఏజెంట్ మిత్రుల శ్రమ, పాలసీ దారుల సహకారం భారతీయ జీవిత బీమా బలోపేతం కు కారణమని బీమా మేనేజర్ నాగేంద్ర బాబు పేర్కొన్నారు. 68 వ ఎల్ఐసి వారోత్సవా లలో భాగంగా, నేడు మాచర్ల బీమా కార్యాలయం లో జోతి ప్రజ్వలన గావించారు. బీమా పాలసీదారు తో జ్యోతి ప్రజ్వలన చేయగా, సీనియర్ బీమా ఏజెంట్ లయన్ కె. నాగేశ్వరావు మాట్లాడుతూ ఏజెంట్ వ్యాపార పురోగతి సంస్థ బలోపేతంకు కారణమన్నారు. తదుపరి ఎల్ఐసి డిఓ కొండానాయక్ మాట్లాడుతూ ఎల్ఐసి ఆస్తులు ప్రకటిత విలువ కన్నా ఎన్నో రేట్లు అధికమన్నారు. మరో పాలసీదారు మస్తాన్ భీ మాట్లాడుతూ మహిళా బీమా పొదుపు ఆయా కుటుంబాలకు ఆర్థిక ధీమా గా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో భీమా అభివృద్ధి అధికారులు బిచ్చాలు, సత్యనారాయణ, ఏజెంట్లు కిషోర్ సిద్ధంరాజు సూరి, ప్రసాద్, శ్రీనివాసరావు, లయన్ నాగేశ్వరావు, మారకొండయ్య, కార్యాలయ సిబ్బంది రసూల్, బాబు నాయక్ పాల్గొన్నారు.



## అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినులను కన్నబిడ్డలా చూసుకోవాలి

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

సంబేపల్లి రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ ,3ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలను కన్నబిడ్డల్లా చూసుకోవాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఉపాధ్యాయులను ఆదేశించారు .మంగళవారం సంబేపల్లి మండలం, దేవపట్ల గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను మంత్రివర్యులు ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయులు విద్యార్థినులకు గుణాత్మకమైన విద్యను బోధించి మెరుగైన ఫలితాలు సాధించేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థినులను మన కన్న బిడ్డల్లా చూసుకుని వారికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసే బాధ్యత గురుకుల పాఠశాల యాజమాన్యంపై ఉందన్నారు. విద్యార్థినిల నుంచి ఎటువంటి సమస్యలు వచ్చినా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహార పదార్థాలను ఇవ్వాలన్నారు. పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకుంటూ కచ్చితంగా యూనిఫామ్ ధరించి పాఠశాలలకు హాజరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అలాగే టాయిలెట్లు, బాత్రూంలు, చుట్టు పరిసర ప్రాంతాలు పారిశుధ్య లోపం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాలలోని విద్యార్థులందరూ కచ్చితంగా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం పాఠశాలను గదులను పరిశీలిస్తూ విద్యార్థులతో మాట్లాడారు. అలాగే వంటశాలను పరిశీలించి ఆహార పదార్థాల మెనూ పై వంట ఏజెన్సీ లతో వివరాలు తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థినిలకు ఎటువంటి సమస్యలున్న భయ పడకుండా తమకు తెలియజేయాలని వారికి సూచించారు.

# గురువులు చేసిన ఘనకారానికి ఇంటిదారి పట్టిన విద్యార్థులు

లక్కిరెడ్డిపల్లి రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 3




అన్నమయ్య జిల్లాలో రాయచోటి నియోజకవర్గం లో లకిరెడ్డిపల్లి మండలం అంబేద్కర్ బాలయోగి గురుకుల పాఠశాల నందు ఆదివారం నాడు జరిగిన సంఘటన పాఠశాలలో చదువుతున్న పిల్లలు తండ్రులు, తల్లులు దుర్భాంతి చెంది పాఠశాల చేరుకొని పిల్లలు ను వాళ్ళ తల్లిదండ్రులు బోరుమని వాపోతున్నారు. మేము చాలా నిరుపేద వాళ్ళము మాకు దిక్కు ఉన్నది బాలయోగి గురుకుల పాఠశాల ఇక్కడే మాకు సౌకర్యాలు లేకపోతే మా పిల్లలను నువ్వు ఎలా చదివించుకోవాలి. పాఠశాల నందు గ్రేట్ లోపల సెక్యూరిటీ గార్డు ఉండేదానికి కనీసం చిన్నపాటి రూము, లేదు కొంచెం వేసి వదిలేశారు దానికి గోడ కట్టిందని కూడా ఎవరు కూడా లేదని గురుకుల కాంపౌండ్‌వాళ్ళు సరిగా లేదు దయచేసి ప్రజాప్రతినిధులు, అధికారులు అవి చర్యలు తీసుకుంటారని తల్లిదండ్రులు పత్రికా ముఖంగా వాపోయారు కనీసం వసతులు కూడా లేవని మా పిల్లలకు ఎవరు సెక్యూరిటీ ఉంటారు ఎలా నమ్మాలి ఉపాధ్యాయులను బోరుమని ఏడుస్తూ వాళ్ళ పిల్లలను తన వెంట తీసుకొని ఇంటిదారి పట్టారు. గురుకుల పాఠశాలలో మహిళలు ఉన్న పాఠశాలలో ఎందుకు పురుషులు ఎందుకు రాణిస్తున్నారు,

తల్లిదండ్రుల్ని రాణించేవారు కాదు అలాంటివారు ప్రిన్సిపల్ భర్తను ఎలా రాణిస్తారు అని మీరు ఆ విషయం ఎందుకు తెలియజేయలేదు మండల అధికారులకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులను నిలదీస్తున్నారు ఏం సమాధానం చెప్పలేకపోతున్న గురుకుల ఉపాధ్యాయులు సరైన విచారణ చేసి సిసి ఫుటేజ్ ధర అంతా సేకరించి తగినచర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, పోలీసు ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తూర్పుపల్లె ఎంపీ యుపి స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చిన్నమండెం రాయచోటి నియోజవర్గం
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్,3

ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తుందని ఈ విషయాన్ని ఉపాధ్యాయులు గమనించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తూర్పుపల్లె ఎంపీ యూపీ స్కూల్ నందు ఎంతమంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులకు బుక్స్ యూనిఫాం, అందించారా లేదా అనే విషయాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో ఉపాధ్యాయులకు సిబ్బందికి ఎటువంటి సమస్యలుఉన్నతమదృష్టికితెచ్చి పరిష్కరించుకోవాలన్నారు.

# నూతన ఎలక్ట్రిక్ చేతక్ బైక్ ను ప్రారంభించిన రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి టౌన్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ ,3




రాయచోటి పట్టణంలోని చిత్తూరు రోడ్డు నందు నీల్ పరి బజాజ్ షోరూంలో మంగళవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన బజాజ్ చేతక్ బైక్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... సమాజంలో రోజురోజుకు వాహనదారుల సంఖ్య ఎక్కువ కావడంతో కాలుష్యం పెరిగిపోతుందన్నారు. కాలుష్యం పెరిగిపోవడంతోవర్షాలు రాకపోవడం, ప్రజలు వ్యాధులకు గురి కావడం వంటి సమస్యలు ఏర్పడతాయన్నారు. దీంతోకాలుష్యాన్ని నివారించేందుకు బ్యాటరీ వాహనాలపై ప్రభుత్వం మక్కువ చూపుతోందన్నారు.

బ్యాటరీ వాహనాల ద్వారా తక్కువ ఖర్చుతో జీవనం సాగించవచ్చునని రాబోయే రోజులలో ప్రతి ఒక్కరు బ్యాటరీ వాహనాలను వాడి కాలుష్య రహిత సమాజం కోసం తమ వంతు కృషి చేయాలన్నారు.

# ముంపు ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు



జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 03,

ఏలూరు జిల్లా పోలవరం నియోజవర్గంలో నేడు వేలేరుపాడు మండలం ముంపు ప్రభావిత ప్రాంతాలను పోలవరం శాసనసభ్యులు చిర్రి. బాలరాజు పర్యటించారు, ఈ కార్యక్రమంలో గోదావరి ఒకటో ప్రమాద హెచ్చరిక జారీ చేయకముందే ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, నిత్య అవసరాల సరుకులు అన్ని ప్రజల వద్దకు చేరాలని, ముంపు ప్రాంతాలకు వెళ్లే రహదారులు పూర్తిగా పాడైపోయి ఉన్నాయి వాటిని తక్షణమే మరమ్మతులు చేసి రాకపోకలు సాగేలా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అధికారులను ఆదేశించడం జరిగింది, పర్యావరణ పరిరక్షణ మా నినాదం అంటూ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన కొణిదెల పవన్ కళ్యాణ్ గారి అదేశాల మేరకు మండల వైస్ ప్రెసిడెంట్ మేచినేని.సంజయ్ ఇంటి వద్ద మొక్కల పంపిణీ కార్యక్రమం చెయ్యటం జరిగింది,

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్,మండల అధ్యక్షులు గణేసుల. ఆదినారాయణ మరియు కూటమి నాయకులు , శ్రేణులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయునిగా నరసింహారావు ఎంపిక

జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి



స్థానికదొనకొండమండలంలోవ్యాయామఉపాధ్యాయునిగా పనిచేస్తున్నటువంటి నరసింహారావు కి ఉపాధ్యాయ దినోత్సవం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకుంటారు ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలు చేసినందుకుగాను ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రధానం చేస్తూ ఉంటారు ప్రకాశం జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగానరసింహారావు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులుశ్రీ వి రామాంజనేయులు తెలియజేశారు నరసింహారావు విద్యార్థులకు రాష్ట్ర మరియు జాతి స్థాయిలో పాల్గొనేటట్లుగా శిక్షణ ఇవ్వటం మరియు ఎన్సిసి ఆఫీసర్గా బాధ్యతలు నిర్వహించడం అనేకమైనటువంటి సేవలు చేసినందుకుగాను విద్యాశాఖ అధికారులు ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయునిగా ఎంపిక చేయడం జరిగింది.

ఈ సంవత్సరం కూడా జిల్లా స్థాయిలో స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్సీ అవార్డు 2 స్థానంలో నిలిచింది ఎంపిక కావడం ఆనందంగా ఉందని అదేవిధంగా ఉపాధ్యాయులు ద్వారా అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు తెలియజేశారు

# గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాలతో నందివాడ మండలంలోని.... వరద ముంపు గ్రామాల్లో పర్యటించిన టిడిపి నేతలు

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.03.

నడుంలోతు నీళ్లలో ఇంటింటికి వెళ్లి ఆహార ప్యాకెట్ల పంపిణీ...కష్టాల్లో ఉన్న తమ ఇళ్ల వద్దకు వచ్చి.... ఆహారాన్నిఅందిస్తున్నఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలిపిన....ముంపు బాధిత ప్రజలు

నందివాడ మండలం బుడమేరు పరివాహక ముంపు బాధితగ్రామాల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము టిడిపి నేతలకు ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఫోన్ ద్వారాఅధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే రాము.. ముంపు బాధిత గ్రామాల్లో ప్రజలకు ఆహారం అందేలా అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నారు.

ఎమ్మెల్యేరాము ఆదేశాలతో నందివాడ మండలంలోని ముంపు గ్రామాలైన జొన్నపాడు, రామాపురం, అరిపిరాల, చేదుర్తిపాడు, పెదలింగాల, చిన్న లింగాల, పుట్టగుంట గ్రామాల్లో పార్టీ నేతలతో కలిసి టిడిపి నాయకుడు కామేపల్లి తులసి బాబు మంగళవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లో పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలతో మాట్లాడిన నాయకులు.... కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎమ్మెల్యే రాము ఆదేశాలతో అన్ని ఏర్పాట్లు చేశామని.... ఏ చిన్న సమస్య తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు భరోసా ఇచ్చారు.





ముంపు గ్రామాల్లో పశువుల సంరక్షణ.... ఇతర కారణాలతో పునరావాస కేంద్రాలకు వెళ్ళని బాధిత ప్రజల ఇళ్ల వద్దకే టిడిపి నాయకులు వెళ్లారు. టిడిపి నాయకులు మరియు ప్రజా వేదిక సిబ్బంది నడుంలోతు నీళ్లలో బాధితుల ఇళ్లకు వెళ్లి ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. కష్టాల్లో ఉన్న తమ ఇళ్ల వద్దకు వచ్చి ఆహారం అందేలా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

పర్యటనలో భాగంగా చేదుర్తిపాడు గ్రామంలో బుడమేరుకు గండిపడగా స్థానికులతో కలిసి..... గండిపూర్చడంలోసహకరించినటిడిపినాయకులు..... గ్రామంలో పలువురిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాలతో వరద తీవ్రత తగ్గేవరకు నందివాడ మండలంలోని వరద ముంపు గ్రామాల ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ..వారికి అన్ని విధాలుగా సహాయపడతామని ఈ సందర్భంగా టిడిపి నాయకులు పేర్కొన్నారు.

ఈ పర్యటనలో టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావు, పలువురు టిడిపి నాయకులు రెవెన్యూ, పోలీస్, మరియు పలు శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి





జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 3, పల్నాడు జిల్లా,
మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.

భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించే పనిలో భాగంగా మండలంలోని మండాది గ్రామంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా చాలా పొలాల్లో పంటలు ముఖ్యంగా ముదురు పత్తి ఎర్ర పడటం, లేత పత్తి పొలాల్లో నీరు నిల్వ ఉండటం వల్ల దెబ్బతినటం జరిగిందన్నారు.

దీంతో వ్యవసాయాధికారులు, రెవెన్యూ సిబ్బంది చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తక్షణమే స్పందించి నష్టం ఎంత జరిగిందో అనే దానిలో నిమగ్నమై ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు. అలాగే వర్షం ఎక్కువైనప్పుడు ఎదురయ్యే సమస్యలు ఏంటి, ఏ మందులు వాడాలి, వర్షం ఆగిన అనంతరం పంటలు ఎలా కాపాడుకోవాలి అనే విషయం మీద వ్యవసాయాధికారులు వారి విలువైన సూచనలు, సలహాలు అందిస్తున్నారని చెప్పారు. కావున రైతులు కూడా వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు పరిగణనలోకి తీసుకుని వర్షం ఎక్కువైనప్పుడు వచ్చే సమస్యలు ఏంటి, పంటలను ఏవిధంగా కాపాడుకోవాలి అనే అంశం మీద అధికారుల సూచనలు , సలహాలు పాటించాలని, శ్రద్ధగా విని ఆచరించాలి అని కోరారు. నష్టం అంచనాలు మొత్తం అందిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి అనుగుణంగా రైతాంగానికి ఏం చేయాలి అనే ఆలోచన చేస్తుందన్నారు. అదృష్టం కొద్ది మనది వాలు ప్రాంతం కాబట్టి తీవ్ర మైన నష్టం జరగలేదు, కొద్దిపాటి నష్టమే జరిగింది అన్నారు. భవిష్యత్తులో మరిన్నో తుఫానులు లాంటి విపత్కర పరిస్థితులు వస్తే బాగా ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటుంది. కాబట్టి రైతులు పొలాలు దెబ్బ తినకుండా ఉండాలంటే ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి అన్నారు.

ఈసందర్భంగా మాజీ సిఎం జగన్మోహన్రెడ్డి ని ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి కష్ట కాలం వచ్చినప్పుడు ప్రతిపక్ష నాయకుడు ప్రజలకు మనో ధైర్యాన్ని కల్పించాల్సింది పోయి బాధ్యత ను విస్మరించి అవాకులు, చవాకులు పేలుతున్నాడని అన్నారు. 5సం.లు అధికారంలో ఉండి కాలువల్లో పూడిక తీయడం చేయలేదు. మేజర్లు గానీ, డ్రెయిన్లు బాగు చేయించలేదని ఎద్దేవా చేశారు. ఈ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రం అప్పుల సుడి గుండంలో ఉందన్నారు. అనుకోకుండా ఒక్కసారి వరదలు రావడంతో ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోవాలో అనే నిర్ణయానికి వచ్చేలోపు ఇలా అయిందన్నారు. దీన్ని అవకాశంగా తీసుకొని జగన్ రాజకీయం చేస్తున్నాడు. ఈప్రతి పక్ష నాయకుడికి కావాల్సిందల్లా ఒక్కటే. ఎక్కడికైనా ఏదైనా జరిగితే అక్కడ జనం ఎక్కువ మంది చనిపోవాలి. దాన్ని అవకాశంగా మలచుకొని చంద్రబాబు మీద, ఎన్డీయే కూటమి ప్రభుత్వం మీద బురద చల్లుతాడు. ఈ మధ్య జగన్ మాట్లాడుతూ వైజాగ్ లో అసలు వైద్యమే జరగలేదంటాడు, అలాగే ఈమధ్య చిలకలూరిపేట లో ఒక రౌడీ షీటర్ చనిపోయినప్పుడు వచ్చి ప్రజల పట్ల తనకున్న విధిని చాటుకున్నారు పాపం అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ జైలుకెళ్లిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ని జైల్లో పరామర్శించి, తనపై ప్రజలకు ఉన్న విలువల్ని చాటుకున్నాడు. ఇతను శవం వాసన ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తుంటాడని ఎమ్మెల్యే జూలకంటి అన్నారు. ఇలాంటి రాబందులకు ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా బుద్ధి రాలేదు అన్నారు. విజయవాడ లో ఈ 5సం.లో నువ్వెంత అభివృద్ధి చేశావో అధికారులతో డిబేట్ పెడదాం, ఆ అధికారులే చెప్తారు నువ్వు చేసిన అభివృద్ధి గురించి, డిబేట్ కి నువ్వు సిద్ధమా అన్నారు. నువ్వు అసెంబ్లీ కి రావు,ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించలేవు. అసెంబ్లీ కి వస్తే ఈ 5ఏళ్ళలో నువ్వు చేసిన అవినీతి ఎక్కడ బయట పెడతారో నని భయం నీకు. తాడేపల్లి కొంపలో కూర్చొని ప్రతి విషయాన్ని రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నావని బ్రహ్మారెడ్డి అన్నారు. ఈ రాష్ట్రం లోని ప్రజలు నీకన్నా మేధావులనే విషయం గుర్తు పెట్టుకోవాలి అన్నారు. ప్రజలు మేధావులు కాబట్టే నీకు క్రికెట్ జట్టు లోనైనా ఎగ్స్ట్రా ప్లేయర్స్ తో కలిపి 12,13 మంది అయినా ఉంటారు, కానీ నీ టీంలో కేవలం 11మందికి మాత్రమే అవకాశం ఇచ్చారు అని, అయినా నీకు సిగ్గు రాదు అన్నారు. ఆఖరికి చావు దగ్గర, వరదలు వచ్చినప్పుడు అక్కడ కూడా నీ శిక్కటి చిరునవ్వు లేదని చెప్పారు. పెళ్ళికి, చావుకి,తద్దినానికి దేనికో కూడా నీకు తేడా తెలియదని జగన్ ని ఉద్దేశించి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు.

ప్రతిపక్ష నాయకుడిగా నైనా నువ్వు బాధ్యత ను నిర్వహిస్తున్నావా, మీ పార్టీ వాళ్లు ఎక్కడైనా ప్రజల్ని ఆదుకొనే పనులు చేస్తున్నారా అని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి అన్నారు. వర్షాలకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు ఎన్డీయే ప్రభుత్వం త్వరలో న్యాయం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, కుర్రి శివారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు మదార్ సాహెబ్, పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు, మండాది గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయార్థం 50 వేల ఆహార ప్యాకెట్లు సమకూర్చిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.03.

నందివాడ మండలంలో వరద బాధిత ప్రాంతాల ప్రజలకు ప్రతిపూట ఆహారాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే రాము....

సీఎం చంద్రబాబు స్ఫూర్తితో బాధితులకు సహాయం అందించడంలో ఎమ్మెల్యే రాము భాగస్వామ్యులయ్యారు: గుడివాడ కూటమి పార్టీల నేతలు




వరదల ప్రభావంతో అతలాకుతలం అయిన ప్రజల సహాయార్థం గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము 50వేల బిర్యానీ మరియు పులిహోర ప్యాకెట్లను సమకూర్చారు. మొదటి విడతగా 25వేల ఆహార ప్యాకెట్లతో కూడిన వాహనాలను ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక) వద్ద.... కూటమి పార్టీల నాయకులతో కలిసి టిడిపి నాయకుడు కామేపల్లితులసిబాబు జెండా ఊపి ప్రారంభించారు. సాయంత్రం మరో 25 వేల ఆహార ప్యాకెట్లు విజయవాడ వాహనాల ద్వారా వెల్లనున్నాయి.

ఈ సందర్భంగా కూటమి పార్టీల నాయకులు మీడియాతో మాట్లాడుతూ.....

భారీ వరదల వల్ల ఉమ్మడి కృష్ణాజిల్లా, గుంటూరు జిల్లాలోని ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యంగా విజయవాడలో పరిస్థితులు దయానికంగా మారిపోవడంతో ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారన్నారు. సీఎం చంద్రబాబు ప్రజల మధ్యనే తిరుగుతూ.... ప్రతి ఒక్కరిలో ధైర్యం నింపేలాశ్రమిస్తున్నారనికూటమినాయకులుఅన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమకూర్చిన ఆహార ప్యాకెట్లువిజయవాడలో ఇందిరా గాంధీ స్టేడియంకు చేరుకుంటాయని..... అక్కడి నుండి అవసరమైన ప్రాంతాల్లోనీ ప్రజలకు అధికారులు పంపిణీ చేస్తారని కూటమి నాయకులు తెలియజేశారు.

నందివాడ మండలంలోని ముంపు ప్రాంతాల్లో ప్రజల సహాయార్థం అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని.... ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజలకు అవసరమైన ఆహారాన్ని సమకూర్చేలా చర్యలు తీసుకున్నారని ఈ సందర్భంగా కూటమి పార్టీల నాయకులు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నేతలు చేకురు జగన్ మోహనరావు, పోలాసి ఉమయ్య, వసంతవాడ దుర్గారావు,గోకవరపు సునీల్, సమ్మెట బ్రహ్మాజీ, గుత్తా చంటి,రామిదేని వేణుబాబు,గోవాడ శివ, రెడ్ షణ్ముక్,నూర్,టిడిపి – జనసేన పార్టీల నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు

- వరద బాధితుల సహాయార్థం భారీగా రూ.130 కోట్ల విరాళం
- సహాయనిధిలో జమచేసిన పత్రాలు ముఖ్యమంత్రికి అందజేత




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో భారీవర్షాలు, వరదల కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వానికి అండగానిలుస్తూ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులంతా ఉదారత చాటుకున్నారు. వరద బాధితుల కోసం ఉద్యోగులంతా కలిసి తమ ఒకరోజు మూల వేతనం రూ.130 కోట్లను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ఇచ్చారు.

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నాయకులు మహబూబాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఈ మేరకు సతకాలతో కూడిన అంగీకార పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉద్యోగులందరినీ అభినందించారు. "వరద బాధితుల కోసం తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ఒకరోజు మూలవేతనాన్ని అందించడం వారి మానవత్వానికి ఒక ప్రతీక. మనస్పూర్తిగా వారిని అభినందిస్తున్నాను.త్వరలోనే మీ ఉద్యోగ జేఏసీలతో సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమవుతాను" అని సీఎం తెలిపారు.

తెలంగాణ ప్రజలు విపత్తులో ఉన్న సమయంలో ఉద్యోగులంతా కలిసి సీఎం సహాయ నిధికి రూ.130కోట్లు విరాళం ఇవ్వడం గొప్ప విషయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

# వెర్మి కంపోస్టు తయారులో భాగంగా గదులలో వానపాములు వేయడం

జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 03,
కొయ్యలగూడెం మండల రిపోర్టర్,

ఏలూరు జిల్లా, పోలవరం నియోజవర్గం, కొయ్యలగూడెం మండలం నరసన్నపాలెం లో జిల్లా పంచాయితీ వనరుల కేంద్రం వారి ఆధ్వర్యం లో వ్యర్థాల నుండి సంపద లో భాగంగా వెర్మి కంపోస్టు కోసం నిర్మించిన గదులలో వానపాములను వదలడం జరిగింది. ఈ కార్యక్రమం లో నరసన్నపాలెం సర్పంచ్ కరెడ్ల ప్రభావతి,డి.ఎల్.పి.ఓ.ఎండీ రజా ఉల్లా,ఈ.ఓ.ఆర్.డి.సతీష్ కార్యదర్శి ఎస్ ఏం. రఫీ పాల్గొన్నారు.



# హైదర్ నగర్ డివిజన్ పరిధిలో వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం చేస్తున్న అధికారులు మరియు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

కూకట్ పల్లి ప్రతినిధి
జనసముద్రం (సెప్టెంబర్:04

హైదర్ నగర్ డివిజన్ పరిధిలో వినాయక నిమజ్జనం కి ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు కలుగకుండా విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు చర్యలను ఎలక్ట్రికల్, అర్బన్ బయో డైవర్సిటీ అధికారులతో కలిసి పరిశీలించిన హైదర్ నగర్ డివిజన్ గౌరవ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రారంభం నుంచి ముగిసేంత వరకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. వినాయక నిమజ్జనానికి ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు కలుగకుండా శోభాయాత్ర జరిగే రూట్లలో విగ్రహాల తరలింపులో ఆటంకం లేకుండా అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం జరుగుతుందనిఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిహెచ్ఎంసి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.





ఈ కార్యక్రమంలో అధికారులు హార్టికల్చర్ దాసు, ఎలక్ట్రికల్ లైన్ మెన్ సురేష్, ట్రాఫిక్ పోలీస్ అధికారులు మరియు నాయకులు కుమార స్వామి, నిరంజన్‌గౌడ్,నిఖిల్,హమీద్‌తదితరులుపాల్గొన్నారు.

# ప్రజలు కష్టాల్లో ఉన్నపుడు వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులు గా మాపై ఉంది



జనసముద్రం న్యూస్ గన్నవరం ప్రతినిధి. సెప్టెంబర్.03. విజయవాడలో ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో వరద బాధితులకు భారీగా ఆహారం పొట్లాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది . విజయవాడ , గన్నవరం నియోజక వర్గం తో పాటు వరద ప్రభావం ఉన్న అన్ని ప్రాంతాల ప్రజలకు ఆహారాన్ని అందించే బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కు అప్పగించారు .

ఈ మేరకు ఏర్పాట్లు ను ఎమ్మెల్యే మంగళవారం పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితుల కోసం ఇతర ప్రాంతాల నుంచి ఆహారం, పాలు, తాగునీటి ప్యాకెట్లుతో పాటు పండ్లు ఇందిరాగాంధీ స్టేడియంకు చేరుకున్నాయని పేర్కొన్నారు. తాగునీరు ని ప్యాకెట్లను సిద్ధం చేసి ప్రత్యేక వాహనాల్లో తరలిస్తున్నట్లు చెప్పారు . వరద ప్రభావం తగ్గే వరకు మరింత మందికి ఆహారం పంపించేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు .పంపిణీ లో కొంత ఆలస్యం అయినా ప్రతి ఒక్కరికీ ఆహారాన్ని అందిస్తామని పేర్కొన్నారు. ప్రజలు సమస్యల లో ఉన్నప్పుడు వారికి అండగా ఉండాల్సిన బాధ్యత తమ పై ఉందని చెప్పారు . 1995 లో ముఖ్యమంత్రి గా పని చేసిన చంద్రబాబు నాయుడు నేటికీ అదే స్పీడ్ తో పని చేస్తున్నరు కానీ .....ఆయన వేగం తో యంత్రాంగం పని చేయలేకపోతుందని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు . ఇప్పటికే రెస్క్యూ చేసి అనేక మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించగలిగామని చెప్పారు . తాను ప్రజలకు మంచి చేద్దామని రాజకీయాల్లోకి వచ్చానని... ప్రజల ఇచ్చిన అవకాశం తో కచ్చితంగా మంచి చేసి తీరుతానని స్పష్టం చేశారు .

# వర్షానికి అత్తలం కుతలం అయినా మహబూబాబాద్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన ,ఎమ్మెల్యే మురళి నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 3

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలోని ఆలేరు గ్రామంలో భారీ వర్షానికి చెరువు కట్ట తెగిపోవడంతో ఆ యొక్క వర్షపు వరద ప్రవాహం పొలాల గుండావెల్లడంతోమునగడంతో రైతుల బోరిన విలపించారు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ వెంటనే ఆ యొక్క గ్రామాన్ని సందర్శించి రైతులకు పరామర్శిస్తూ ధైర్యాన్నిచ్చి నష్టపోయిన ప్రతి రైతును కూడా ఆదుకుంటామని భరోసానిచ్చారు ఎవరు అధైర్య పడవద్దు అని వారికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండదండగా ఉంటామన్నారు నష్ట పోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందిస్తామన్నారు

ఆలేరు యొక్క చెరువు కట్ట తెగిపోవడంతో చెరువు లో నీరు లేకుండా ఉండడం ఇదే తొలిసారి అని ప్రజలు, రైతులు వాపోయారు

ఈ గ్రామంలో వరద ప్రవాహానికి చిన్న భిన్నమైన కుటుంబాలను ఆదుకోవాలని ఎమ్మెల్యే మురళి నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలు యువత ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని, వీలైనంతవరకు నిత్యవసర సరుకులు గాని దుస్తులు గాని దుప్పట్లు గాని వారికి అందించే కార్యక్రమాలు చేపట్టాలనీ పిలుపునిచ్చారు,

కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామపార్టీఅధ్యక్షులుకార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణపవరం ఊర చెరువు పరిశీలన

జనసముద్రం న్యూస్ ప్రతినిధి
మునగాల సెప్టెంబర్ 3




మునగాల మండలం గణపవరం గ్రామ రెవిన్యూ శివారులో ని ఊర చెరువు ను పరిశీలించనైనది.

ప్రస్తుతం చెరువు పూర్తిగా నిండినది మరియు నిన్న ఎక్కువ అలుగు పోసినది ప్రస్తుతం తగ్గుముఖం పట్టింది. కానీ ఎలాంటి డ్యామేజి లేదు మరియు చెరువు కట్టాను కూడా పరిశీలించండము జరిగింది. ఎలాంటి డ్యామేజి లేదు. ఎంపీడీవో రమేష్ తాసిల్దార్ ఆంజనేయులు దీన్ దయాల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు ఇరిగేషన్ ఏఈలు నరసింహమూర్తి శ్రీనివాసులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# 124 డివిజన్ పరిధిలోని జన్మభూమి కాలనీ, శివమ్మ కాలనీ మరియు కమలమ్మ కాలనీ మధ్యలో ఉన్న అంబెడ్కర్ చౌరస్తా వద్ద ప్రతి ఏటా యూత్ సభ్యుల ఆధ్వర్యంలో వినాయక మండపం ఏర్పాటు చేయడం జరుగుతుంది.



కూకట్ పల్లి ప్రతినిధి
జనసముద్రం (సెప్టెంబర్:03

ఇప్పుడు అక్కడ రోడ్డు పైన మట్టి కుప్పలు ఉండి ఇబ్బందిగా ఉందన్న విషయాన్ని వినాయక యూత్ కమిటీ సభ్యులు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే స్పందించిన కార్పొరేటర్ జేసిబి యంత్రంతో రోడ్డుపైన ఉన్న మట్టిని తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్న వినాయక చవితి పండుగ మహొత్సవాలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో అన్ని కాలనీలలో ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పూజల్లో ప్రథమ పూజ అందుకునే అధినాయకుడు గణనాథుని వినాయక చవితి మహొత్సవాలను ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. అందరూ పర్యావరణ హితమైన మట్టి ఘనపతులను పూజించాలని కోరారు. కార్యక్రమంలో పాండుగౌడ్, రెహ్మాన్, బాషా, అరవింద్ రెడ్డి, గణేష్, ధనుంజయ్, సల్మాన్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భాదితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది..ఎల్ ఓ సి

కూకట్ పల్లి ప్రతినిధి
జనసముద్రం (సెప్టెంబర్:03



అల్విన్ కాలనీ డివిజన్,ఎల్లమ్మబండ,పీజేఆర్ నగర్ బస్తికి చెందిన టి.వీరేశ్ అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించి ( సిఎం ఆర్ ఎఫ్-ఎల్ ఓ సి) ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సి ఎం ఆర్ ఫ్. ఎల్ ఓ సి, మంజూరి పత్రాలను నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితుడికి అందించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు బాష్పక యాదగిరి,రవి,వెంకన్న,బాధితుడి తండ్రి మారుతి తదితరులు పాల్గొన్నారు..

# భారీ వర్షాలకు పూర్తిగా నేలకూలిన పెంకుటిల్లు

మహబూబాబాద్ జిల్లా జనసముద్రం న్యూస్
రిపోర్టర్ గంగారం సెప్టెంబర్ 1



గంగారం మండలం కోమాట్లగూడెం గ్రామానికి చెందిన పిడబోయినా బాలమ్మ ఇల్లు గత 4 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఈ రోజు మధ్యాహ్నం చూస్తుండగానే ఒక్కసారిగా పెంకుటిల్లు కుప్ప కూలీ నేలమట్టం అయింది.మధ్యాహ్నం సమయంలో కూలడంతో పీడబోయిన బాలమ్మ కుటుంబ సభ్యులు ఎవరు ఇంట్లో లేకపోవడం తో అందరూ ఊపిరి పీల్చుకున్నారు కానీ అదే రాత్రి వేళలో కూలినట్లయితే చాలా ప్రమాదం జరిగేదని కుటుంబ సభ్యులు తమ భాదను వెలిబుచ్చారు. ఇలు కూలడంతో ఇంట్లో ఉన్న 1 క్యింట బియ్యం 2 మంచాలు బీరువా బట్టలు ఇంక ఇతర సామాగ్రి పూర్తిగా నష్టపోయినట్లు తెలిపారు.

ఈ వర్షాకాల సమయంలో ఉన్న ఇల్లు కూలిపోవడంతో బాలమ్మ నిర్రాశ్రాయులుగా దిక్కుతోచని స్థితిలో మిగిలిపోయానని.తనను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# మేయర్ శ్రీమతి కోలన్ నీలా గోపాల్ రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నూతన కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన

కూకట్ పల్లి ప్రతినిధి
జనసముద్రం (సెప్టెంబర్:03



డి.సౌజన్య ని మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్,రాజేశ్వరీ చౌదరీ,కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేశ్ ముదిరాజ్, సీనియర్ నాయకులుకోలన్‌గోపాల్ రెడ్డి ,ఆవుల జగన్ యాదవ్,తలారి సాయి ముదిరాజ్ ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల వద్ద నుంచి దరఖాస్తుల స్వీకరణ

జనసముద్రం న్యూస్ ప్రతినిధి
మునగాల సెప్టెంబర్ 3



రుణమాఫీ కానీ రైతుల నుండి రేషన్ కార్డుల కోసం మంగళవారం మునగాలమండలం లోనినారాయణ గూడెం,కలకోవా,గణపవరం,విజయ రామపురం గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి బుంగారాజు తెలిపారు. నేడు రేపాల, జగన్నాధపురం, నరసింహులగూడెం, సీతానగరంగ్రామాల నుండి దరఖాస్తులు సేకరిస్తామని తెలియజేశారు.

# గిరిజనేతర జమాల్ వ్యాపారం పై చర్యలు తీసుకోవాలని చింతూరు ఐ.టి.డి.ఏ పి.వో కు పిర్యాదు చేసిన బురదగూడెం గ్రామస్తులు

## - ఏజన్సి చట్టాలకి విరుద్ధంగా బినామీ ఫేక్ లీజులతో జమాల్ వ్యాపారం

జనసముద్రం న్యూస్ చింతూరు సెప్టెంబర్ 03:

బురదగూడెం ఆదివాసీ ప్రభుత్వ భూమిలో వ్యాపారం చేయుటకు ప్రయత్నం

గిరిజనేతర జమాల్ వ్యాపారాన్ని నిషేదిస్తూ తీర్మానం చేసిన బురదగూడెం గ్రామ ప్రజలు

చింతూరు ఐటిడిఏ పీవో మరియు కూనవరం తహసీల్దార్ పిర్యాదు చేసిన ఆదివాసీ నాయకులు

ఐటిడిఏ పివో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హామీ పత్తి కృష్ణ అనే వ్యక్తి కూనవరం మండల పరిధిలో ఆదివాసులను మోసం చేసి జమాల్ వ్యాపారం

ఈ రోజు కూనవరం మండలం బురదగూడెం గ్రామం పరిధిలో ఆదివాసీలను మోసం చేస్తూ ఫేక్ లీజులతో అక్రమంగా ఆదివాసీ భూములలో సంచరిస్తూ జమాల్ వ్యాపారం చేస్తున్న పత్తి కృష్ణ పై కేసు నమోదు చేయాలని ఐటిడిఏ పి వో చింతూరు మరియు కూనవరం తహసీల్దార్ కి పిర్యాదు చేసిన బురదగూడెం గ్రామస్తులు, మరియు అలానే గిరిజనేతర జమాల్ వ్యాపారాన్ని రద్దు చేయుటకు కూనవరం ఆదివాసీ నాయకులు ,తుర్రం సుబ్బయ్య, మోసం రాము, సోడే విరభద్రం, బొగ్గ బుచ్చిరాజు, బొగ్గ రాంశెట్టి, మడివి సత్యం, ఆధ్వర్యంలో



బురదగూడెం గ్రామం యందు గ్రామ సభ తీర్మానం చేయడం జరిగింది అనంతరం, గౌరవ చింతూరు ఐటిడిఏ కి మరియు కూనవరం తహసీల్దార్ కి పిర్యాదు చేయడం చేశారు ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ ఏజన్సి 1/70 ఎక్ట్ పేసా చట్టాలకీ విరుద్ధంగా ఆదివాసులని మోసం చేస్తూ జమాల్ వ్యాపారం చేస్తున్న ఎవరైనా ఏజన్సీ 1/70 ఎక్ట్ మరియు పేసా చట్టాలకు వ్యతిరేకంగా వ్యాపారం భూకబ్జాలకు ప్రయత్నిస్తే తక్షణమే అధికారులు పిర్యాదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు బాడిశ దొర తుర్రం సుబ్బయ్య, మోసం రాము, సోడే విరభద్రం, బొగ్గ బుచ్చిరాజు, బొగ్గ రాంశెట్టి, మడివి సత్యం, మడివి రాము, మడివి వెంకటేష్, మడివి ముత్తయ్య, సోడే ముకేశ్ గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# కొత్తపల్లి లో వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 3,
పల్నాడు జిల్లా, మాచర్ల.

మాచర్ల మండలం లోని కొత్తపల్లి గ్రామం లోని రైతులకు చెందిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను మంగళవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి నష్టం అంచనాలు తెలియజేయాలని వ్యవసాయ అధికారులను పంపారని అన్నారు. అధికారులు ఇచ్చిన నివేదిక ప్రకారం ప్రభుత్వం నష్టం అంచనా వేసి రైతులకు త్వరలో న్యాయం చేస్తుందని చెప్పారు. వైసీపీ నాయకులు ఎవరైనా మా నాయకుడు చంద్రబాబు నాయుడు పై లేని పోని మాటలు మాట్లాడితే సహించేది లేదన్నారు. మా నాయకుడు సంయవనం పాటించమని చెప్పారు కనుకే మా కార్యకర్తలు సంయవనం తో ఉన్నారని, లేకుంటే మీ వైసీపీ నాయకులు ఎప్పుడో పారిపోయేవారని ఎమ్మెల్యే అన్నారు. ఆయన వెంట టీడీపీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి,కుర్రి శివారెడ్డి మరియు ఎన్డీయే కూటమి నేతలు,కార్యకర్తలు, కొత్తపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సైదాపూర్ ఎస్సైగా తిరుపతి



జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్3:

కరీంనగర్‌జిల్లాసైదాపూర్‌ఎస్సైగా చదవాల తిరుపతి నియమితులయ్యారు. కోహెడ ఎస్సైగా పనిచేసిన ఈయన గత వారం రోజుల క్రితం కరీంనగర్ వి ఆర్ లో కి బదిలీ పై వెళ్ళారు.కాగా మంగళవారం పదిమంది యస్.ఐ లను బదిలీ చేస్తూ జిల్లా పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఉత్తర్వులు జారీచేశారు. సిహెచ్ తిరుపతి సైదాపూర్ కు బదిలీ కాగా, సైదాపూర్ లో పనిచేస్తున్న ఎస్ఐ జె.ఆరోగ్యం జమ్మికుంటకు బదిలీ కాగా, అక్కడి ఎస్సై టి.వివేక్ ఎల్ ఎం డీ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. ఎల్ ఎం డి ఎస్ఐ చేరాలను కరీంనగర్ త్రీ టౌన్ కు బదిలీ చేశారు. రామడుగు ఎస్ఐ సురేందర్ ను కరీంనగర్ ట్రాఫిక్ విభాగానికి బదిలీ చేయగా,ఈ స్థానంలో కరీంనగర్ రూరల్ ఎస్సై శేఖర్ బదిలీపై వెళ్లారు. పి సి ఆర్ కరీంనగర్ లో పనిచేస్తున్న భాస్కర్ రెడ్డిని కరీంనగర్ వన్ టౌన్ న్ ఎస్సైగా బదిలీ చేశారు. టాస్క్ ఫోర్స్ లో పనిచేస్తున్న పి లక్ష్మారెడ్డి ని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ బదిలీ చేశారు. సి సి ఆర్ బి లో పనిచేస్తున్న రాజన్న కరీంనగర్ వన్ టౌన్ ఎస్సైగా బదిలీ అయ్యారు. డి.ఎస్.బి. సిద్దిపేట ఐటీ సెల్ విభాగంలో పనిచేస్తున్న జి. నరేందర్ రెడ్డిని గంగాధర ఎస్సైగా బదిలీ చేశారు. బదిలీ అయిన ఎస్ఐ లు వెంటనే విధుల్లో చేరాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram